RNI No : APTEL 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

కర్నూలు సంపుటి : 04 సంచిక : 94 శుక్రవారం 09-08-2024 పేజీలు :04 వెల:రూ. 2.00

## వామ్మో?.భౌ..భౌ శునకాల బెడద

**రోడ్లపై గుంపులు గుంపులుగా సంచారం**

**వణికిపోతున్న చిన్నారులు, వృద్ధులు**

పత్తికొండ,పత్తికొండ పట్టణంలో గ్రామ సింహాలు యథేచ్ఛ గా స్వైర్యవిహారం చేస్తున్నాయి. పట్టణంలోని ఒక ప్రాంతం అని కాకుండా ఎక్కడ చూసినా దర్శనమిస్తూ స్థానికులను బెంబేలె త్తిస్తున్నాయి. ఇబ్బుడిముబ్బుడిగా పెరిగిపోతున్న వాటి సంతతిని చూసి వారు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో మహిళలు, పిల్లలు బయటకు రావాలంటే భయపతున్నారు. పత్తికొండ పట్టణం లో చికెన, మటన సెంటర్లు, హోటళ్ల సంఖ్య పెరిగి పుష్కళంగా ఆహారం దొరుకుతుండడంతో వీధి కుక్కల సంఖ్య కూడా ఇటీవల విపరీతంగా పెరిగింది. దాదాపు గొర్రెల మందల్లా అవి పట్టణం లోని అన్ని ప్రధాన రోడ్లలో కనిపిస్తున్నాయి. సాధారణంగా మను షులు చూస్తే దూరంగా పారిపోయే పరిస్థితి పోయి మనుషుల పైకి, వాహనాలపైకి అవి ఎగబడుతున్నాయి.

## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, ఆర్సి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

94916 28386 85220 22029

Land Line No : 08517 224194

# దక్షణ భారత దేశానికి గోల్డ్ హబ్ గా మంగళగిరి



**చేనేత కళాకారుల ఆదాయం పెరిగేలా కార్యచరణ**

**పార్టీలకు అతీతంగా సంక్షేమం, అభివృద్ధి ఎజెండా**

**ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం వైపే**

**పేదరికం లేని మంగళగిరి కోసం నా నిరంతర కృషి**

**పద్మశాలీయ బహూత్తమ సంఘం సామాజిక సేవలు భేష్**

**మంగళగిరిలో కళ్యాణ మండపాన్ని ప్రారంభించిన లోకేష్**

మంగళగిరి, పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు అన్నివర్గాలకు ఆదర్శనీయంగా నిలుస్తున్నాయని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. మంగళగిరి నాంచారమ్మ చెరువు ప్రాంగణంలో పద్మశాలి బహుత్తమ సంఘం ఆధ్వర్యాన నూతనంగా నిర్మించిన కల్యాణ మండపాన్ని మంత్రి లోకేష్ గురువారం ఉదయం ప్రారంభించారు. శ్రీ భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయ ప్రాంగణానికి చేరుకున్న లోకేష్, బ్రాహ్మణి దంపతులకు బహుత్తమ సంఘం పెద్దలు ఘన స్వాగతం పలికారు. అనంతరం భద్రావతి సమేత భావనారుషి స్వామి ఆలయాన్ని దర్శించుకొని లోకేష్, బ్రాహ్మణి దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ పద్మశాలీయ బహూత్తమ సంఘం చేపట్టే కార్యక్రమాలకు తమవంతు సహాయ, సహకారాలు అందిస్తామని చెప్పారు. ఆలయ అభివృద్ధి కి ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని చెప్పారు. మంగళగిరి చేనేతలు తన ఆత్మ బంధువులని, ఎన్నికల్లో వారు తనపై చూపిన అభిమానం జీవితంలో మరువలేనని అన్నారు. మంగళగిరి చేనేతకు గత వైభవం కల్పించేందుకు అన్ని చర్యలూ చేపడతానని చెప్పారు.చేనేత కార్మికుల ఆదాయం పెంచడానికి పైలెట్ ప్రాజెక్టుగా వీవర్స్ శాల ఏర్పాటు చేసి టాటా తనేరా కంపెనీతో మార్కెట్ లింకేజ్ చేశామని అన్నారు. చేనేత లో భాగస్వామ్యం అయిన అన్ని విభాగాల కార్మికులకు ఆదాయం పెరిగే విధంగా కార్యచరణ రూపొందిస్తున్నాం, త్వరలోనే జీఎస్టీ సమస్య కూడా పరిష్కారం అవుతుంది అని లోకేష్ అన్నారు. మంగళగిరిలో ఉన్న స్వర్ణకారులకి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా మెరుగైన డిజైన్లు తయారు చేసే శిక్షణ ఇస్తామని అన్నారు, దక్షణ భారత దేశానికి గోల్డ్ హబ్ గా మంగళగిరిని తీర్చిదిద్దడానికి సుమారుగా 25 ఎకరాల్లో ప్రత్యేక గోల్డ్ హబ్ ఏర్పాటు కు కసరత్తు ప్రారంభించామని లోకేష్ తెలిపారు. మంగళగిరి లో ఏళ్ల తరబడి పేరుకుపోయిన అనేక సమస్యలు ఉన్నాయి. నేను వేసే ప్రతి అడుగు సమస్యల శాశ్వత పరిష్కారం వైపు ఉంటాయని స్పష్టం చేశారు. మూడు నెలలు రాజకీయాల కోసం పోరాడాం ఇప్పుడు 4 ఏళ్ల 9 నెలలు రాజకీయాలకు అతీతంగా అందరం కలిసి నియోజకవర్గం సంక్షేమం, అభివృద్ధి కోసం పని చేద్దాం అని లోకేష్ పిలుపు ఇచ్చారు. మంగళగిరి పట్టణ పద్మశాలీయ బహూత్తమ సంఘం ఆధ్వర్యంలోఅందరికీ అందుబాటులో ఉండే విధంగా కల్యాణ మండపం నిర్మించారని, సంఘం నిర్వహించే సేవా కార్యక్రమాల్లో యువత ను భాగస్వామ్యం చెయ్యాలని, మంగళగిరి చరిత్ర తెలుసుకోవడంతో పాటు చరిత్ర ను కాపాడటం కోసం యువత అన్ని కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలని లోకేష్ అన్నారు. ఈ కార్ర్యమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతురావు ఆలయ అభివృద్ధి, చేనేత, స్వర్ణకారుల సంక్షేమం కోసం మంత్రి లోకేష్ కు పలు సూచనలు చేశారు. జీఎస్టీ పై కేంద్ర ప్రభుత్వం తో చర్చించడం, ఒకవేళ కేంద్రం ఒప్పుకోక పోతే జీఎస్టీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించడం పట్ల ఆయనకి కృతజ్ఞతలు తెలుపుతున్నానని మురుగుడు హనుమంతు రావు అన్నారు. పెద్దలందరితో చర్చించిన తరువాత అన్ని కార్యక్రమాలు చేపడతామని లోకేష్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు మురుగుడు హనుమంతురావు, పంచుమర్తి అనురాధ, నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, జనసేన నియోజకవర్గం సమన్వయకర్త చిల్లపల్లి శ్రీనివాస్, పద్మశాలీయ బహుత్తమ సంఘం పెద్దలు పాల్గొన్నారు.

## ఏపీలో త్వరలో జన్మభూమి-2 ప్రారంభం..

**టీడీపీ పొలిట్‌బ్యూరో నిర్ణయం**

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జన్మభూమి-2 ను ప్రారంభించాలని టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం నిర్ణయం తీసుకుంది. విజయవాడలో గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన టీడీపీ పొలిట్‌బ్యూరో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పలు అంశాలపై చర్చ జరిగింది. నైపుణ్య గణన దేశంలోనే తొలిసారిగా చేపట్టాలని, ఎస్సీ వర్గీకరణను జిల్లా యూనిట్‌గా చేపట్టాలని, త్వరలోనే మొదటి దశ నామినేటెడ్ పోస్టుల భర్తీ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అదేవిధంగా పార్టీ సభ్యత్వ నమోదును ప్రారంభించాలని, పేదరిక నిర్మూలనపై చర్చ జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. ప్రభుత్వానికి ఇస్తున్న సమయాన్ని అంతే స్థాయిలో పార్టీకి కేటాయించాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. ఇటీవల జరిగిన



ఎన్నికల్లో భారీ ఘన విజయం ఇచ్చిన ప్రజలకు,ఎన్డీయే పార్టీలకు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అభినందనలు తెలుపుతూ నిర్ణయం తీసుకున్నామన్నారు. రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు పైరవీకు తావులేకుండా, కష్టపడ్డ కార్యకర్తలకు నామినేటెడ్ పోస్టుల భర్తీ చేపడుతామని తెలిపారు. ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను పార్టీలో పెట్టి చర్చిస్తామన్నారు. కూటమిలో సభ్యులకు కూడా నామినేటెడ్ పోస్టులు ఉంటాయని అన్నారు.

# ఏనుగుల దాడి నుంచి కాపాడండి



**కుంకీ ఏనుగులను పంపి.. నిలువరించండి**

**కర్నాటక అటవీ మంత్రికి పవన్ వినతి**

**అడవులను నరికి స్మగ్లింగ్ చేసేలా సినిమాలు**

**గతంలో అడవులను కాపాడేలా హీరోయిజం**

**పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలతో వైరల్ అవుతున్న విమర్శలు**

**పుష్పలో బన్నీ పాత్ర గురించే అంటూ కామెంట్లు**

**ఎవరినీ ఉద్దేశించి కాదంటూ నాదెండ్ల వివరణ**

బెంగుళూరు,ఆగస్ట్8 : చిత్తూరు, శ్రీకాకుళం జిల్లాలో ఏనుగుల బీభత్సం సృష్టించి, ఆస్థి, ప్రాణ నష్టం చేస్తున్న క్రమంలో ఏనుగుల మందలను తరిమేందుకు, కర్ణాటక నుంచి కుంకీ ఏనుగులను పంపించాలని కర్ణాటక రాష్ట్రాన్ని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడేందుకు పవన్ బెంగళూరు వెళ్లారు. కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖంద్రేతో భేటీ అయ్యారు. చిత్తూరు జిల్లా పరిధిలోను, పార్వతీపురం ప్రాంతంలోను ఏనుగులు ఊళ్ళ మీదకు వచ్చి పంటలు నాశనం చేస్తున్నాయని, ప్రాణ హాని కలిగిస్తున్నాయని, ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరిమేందుకు కుంకీ ఏనుగులు అవసరమని బి. ఖంద్రేకు తెలిపారు. ఈ కుంకీ ఏనుగులు కర్ణాటక అటవీ శాఖ పరిధిలో ఉన్నాయని, కొన్ని కుంకీ ఏనుగులు ఏపీకి ఇవ్వాలని పవన్ కల్యాణ్ కోరారు. దీనిపై కర్ణాటక అటవీ శాఖ మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. చిత్తూరు జిల్లా పరిధితో పాటు ఇటు పార్వతీపురం ప్రాంతంలో ఏనుగుల సమస్య ఇబ్బందికరంగా మారింది. అవి ఊళ్ళ మీదకు వచ్చి రైతులు కష్టపడి పండించుకున్న పంటలను నాశనం చేస్తున్నాయి. ఫలితంగా ఎంతో మంది నష్టపోతుండగా.. కొంత ప్రాణహాని కూడా ఉంటోంది. ఇలా వచ్చే ఏనుగులను తిరిగి అడవిలోకి తరమడం కోసం కుంకీ ఏనుగులు అవసరం అని భావిస్తున్నారు. ఆ కుంకీ ఏనుగులు కర్ణాటక వద్ద ఉండగా.. 6 కుంకీ ఏనుగులు మన రాష్ట్రానికి ఇచ్చేలా కర్ణాటక అటవీ శాఖను పవన్ కల్యాణ్ కోరారు. ఈ విషయంపై ఆ రాష్ట్ర అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖంద్రేతో చర్చించారు. ఇంకా ఎర్రచందనం అక్రమ రవాణా విషయంలో కూడా ఇరువురు చర్చలు జరిపినట్లు తెలిసింది. స్మగ్లింగ్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఖంద్రేతో పవన్ చర్చలు జరిపారు. పొరుగు రాష్ట్రాల సహకారంతో ఎర్ర చందనం దోపిడీని అరికట్టవచ్చని పవన్ తెలిపారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ కట్టడి కోసం కలిసి పని చేయాలని కోరారు. ఇదే సందర్భంలో పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గతంలో సినిమాల్లో హీరోలు అడవులను కాపాడేలా వ్యవహరించి హీరోయిజం చూపేవారని కానీ, ఇప్పుడు పరిస్థితి మారిందని అన్నారు. ఇప్పుడు అడవుల్లో చెట్లను నరికి స్మగ్లింగ్ చేయడం హీరోయిజం అయిందని వ్యాఖ్యానించారు. తాను సినీ రంగానికి చెందిన వాడినే అయినప్పటికీ పరిస్థితులు ఎలా మారిపోయాయో అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ 40 ఏళ్లలో ఎక్కడి నుంచి ఎక్కడికి వచ్చాం అంటూ పవన్ ప్రశ్నించారు. గురువారం కర్ణాటక పర్యటనలో ఉన్న పవన్ కల్యాణ్ ఈ వ్యాఖ్యలు చేయడం హాట్ టాపిక్ అయింది. గురువారం పవన్ బెంగళూరులో కర్ణాటక అటవీశాఖ మంత్రి ఈశ్వర్ బి. ఖంద్రేతో భేటీ అయ్యారు. పవన్ కల్యాణ్ చేసిన ఈ వ్యాఖ్యలను అల్లు అర్జున్ పుష్ప సినిమాను ఉద్దేశించే చేశారని సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది. పుష్ప సినిమా పూర్తిగా ఎర్రచందనం స్మగ్లింగ్ చుట్టే తిరుగుతుంది. అందులో హీరో అయిన అల్లు అర్జున స్మగ్లింగ్ చేస్తూ హీరోయిజం ప్రదర్శిస్తుంటాడు దీంతో అల్లు అర్జున్ ను టార్గెట్ చేసి పవన్ ఈ వ్యాఖ్యలు చేసినట్లు భావిస్తున్నారు. పైగా అల్లు అర్జున్ కు మెగా కుటుంబంతో బేధాభిప్రాయాలు ఉన్నట్లుగా ప్రచారం ఉంది. గత ఎన్నికల సమయంలో అల్లు అర్జున పవన్ కల్యాణ్ కోసం పిఠాపురానికి ప్రచారానికి రాకుండా.. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థి కోసం ప్రచారానికి నంద్యాల వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ పరిణామం కూడా అప్పట్లో సంచలనం అయింది. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా పవన్ కల్యాణ్ అల్లు అర్జున్ ను ఉద్దేశించే పరోక్షంగా ఈ వ్యాఖ్యలు చేశారని అంతా అనుకుంటున్నారు. అయితే పవన్ వ్యాఖ్యలు సంచలనంగా మారడంతో ఢిల్లీలో ఉన్న మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. పవన్ ఎవరినీ ఉద్దేశించి వ్యాఖ్యలు చేయరని అన్నారు. పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా ఎవరిని విమర్శించరు. పర్యావరణాన్ని కాపాడాలి, మొక్కలు పెంచాలనే ప్రత్యేక కార్యాచరణతోనే అటవీ పర్యావరణ శాఖ మంత్రిగా పవన్ కళ్యాణ్ చర్యలు తీసుకుంటున్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ పేర్కొన్నారు. పవన్ చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. మెగా కుటుంబానికి చెందిన ఓ నటుడి గురించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు.

## ఏపీకి 8 కుంకి ఏనుగులు ఇచ్చేందుకు కర్ణాటక అంగీకారం : డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అమరావతి : ఏపీ సరిహద్దుల్లో ఏనుగుల బీభత్సం సమస్యను పరిష్కరించేందుకు కర్ణాటక ప్రభుత్వం ఏపీకి 8 కుంకి ఏనుగులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపింది. ఈ మేరకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కర్ణాటక సీఎం, అటవిశాఖ అధికారులతో గురువారం జరిపిన సమావేశంలో భేటీ అంశాలను వివరించారు.గురువారం ప్రత్యేక విమానంలో పవన్‌కల్యాణ్ బెంగళూరుకు చేరుకోగా అక్కడి అటవీశాఖ మంత్రి, అధికారులు స్వాగతం పలికారు. అనంతరం కర్ణాటక సీఎం సిద్దరామయ్యతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎంను పవన్ శాలువాతో సన్మానించారు. అనంతరం అధికారులతో చర్చల తరువాత చర్చల వివరాలను పవన్‌కల్యాణ్ మీడియాకు వివరించారు .మొత్తం ఏడు అంశాలపై చర్చించినట్లు డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. కర్ణాటక, ఏపీ సరిహద్దుల్లో ఏనుగుల సమస్య తీవ్రంగా ఉందని, ఇరు రాష్ట్రాల సమన్వయంతో ఏనుగుల దాడిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించామని తెలిపారు. ఏనుగుల సమస్య పరిష్కరించేందుకు 8 కుంకి ఏనుగులను ఏపీకి ఇచ్చేందుకు కర్ణాటక ఒప్పుకోవడం సంతోషమని పేర్కొన్నారు.అటవీ సంపద రక్షణకు ఐటీ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. ఎర్రచంద్రనం అక్రమ రవాణాను అరికట్టాలని, వన్యప్రాణుల స్మగ్లింగ్ చేసే వారిని కట్టడి చేయాలని నిర్ణయించామని తెలిపారు. సుమారు రూ. 140 కోట్ల విలువ గల ఎర్రచందనాన్ని పట్టుకున్న కర్ణాటక అటవీ అధికారులను అభినందించారు. శ్రీశైలం , తిరుపతి క్షేత్రాలకు వచ్చే కర్ణాటక భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని పవన్ కల్యాణ్ ప్రకటించారు.



# ముఖ్యమంత్రిగా ఉన్న వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి ..

**చంద్రబాబు పాలనపై వైఎస్ జగన్ విసుర్లు**

అమరావతి : ముఖ్యమంత్రిగా పని చేసే వ్యక్తి ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత ఉంటుందని మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తెలిపారు. అధికారం ఉంది కదా అని చంద్రబాబు విలువలకు తిలోదకాలు ఇచ్చి దారుణలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. గురువారం ఆయన ఉమ్మడి విశాఖపట్నం జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సీపట్నం, పెందుర్తి



, పాయకరావుపేట నియోజకవర్గంలోని స్థానిక సంస్థల ప్రతినిధులు ఎంపీటీసీ, జడ్పీటీసీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జగన్ వారితో మాట్లాడారు.నిన్న జరిగిన విశాఖ జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో అధికార పార్టీ అన్యాయంగా వ్యవహరించారని దుయ్యబట్టారు. మెజార్టీలేని చోట ప్రలోభాలకు గురిచేయడం, పోలీసులతో భయపెట్టి ఓట్లు వేయించు కున్నారని విమర్శించారు. రాబోయే విశాఖ ఎమ్మెల్సీ ఎన్నికల్లో వైసీపీకి 600 మంది ప్రజా ప్రతినిధులు ఉన్నారని, టీడీపీకి 2 వందల మంది ప్రజాప్రతినిధులే ఉండగా పోటీకి సై అంటున్నారని తెలిపారు.మెజార్టీ లేకున్నా దొడ్డిదారిన గెలిచేందుకు చంద్రబాబు కూటమి ఎత్తులు వేస్తుందని ఆరోపించారు. ఈ ఎన్నికల్లో వైసీపీకి చెందిన ప్రజాప్రతినిధులు ఇచ్చే తీర్పు చాలా కీలకమని ఉద్ఘాటించారు. అధికార, ధనబలంతో చంద్రబాబు దారుణాలు చేస్తున్నారని, ప్రతి ఒక్కరినీ డబ్బుతో కొనలేరన్న సంకేతాలు పంపాలని సూచించారు.రాబోయే రోజుల్లో వైసీపీ శ్రేణులు ప్రజలకు మరింత చేరువై పనిచేస్తే ప్రజలే చంద్రబాబును నామరూపాల్లేకుండా చేస్తారని వెల్లడించారు. రాష్ట్రంలో జగన్ గురించి మాట్లాడితే ఎవరిని అడిగినా పలావు పెట్టాడు అంటారు. చంద్రబాబు గురించి అడిగితే బిర్యానీ పెడతానని మోసం చేశాడని అంటున్నారు. ఇప్పుడు పలావు పోయింది. బిర్యానీ పోయింది' అని అన్నారు.

## స్పీకర్ హక్కులను హరిస్తున్నారు

**లోక్‌సభలో అఖిలేశ్ యాదవ్ వ్యాఖ్యలు**

**ధీటుగా తిప్పికొట్టిన హోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ,ఆగస్ట్8: సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ పార్లమెంట్‌లో సంచలన వ్యాఖ్యలు చేశారు. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా హక్కులను కాలరాస్తున్నారని, ఆయన కోసం ప్రతిపక్షాలు పోరాడాల్సి వస్తోందని ఆరోపించారు. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా అఖిలేష్ యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'మీ హక్కులు, మా హక్కులను హరించివేస్తున్నారు. ప్రజాస్వామ్యానికి మీరే న్యాయమూర్తి. కానీ మీ హక్కులు హరించివేస్తున్నారని నేను విన్నాను. మీ కోసం మేము పోరాడాలని అన్నారు. అఖిలేశ్ యాదవ్ చేసిన ఈ వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా కౌంటర్లు ఇచ్చారు. ఈ వ్యాఖ్యలు స్పీకర్‌ను అవమానించడమేనని, స్పీకర్ హక్కులు ప్రతిపక్షానికి చెందినవి కావని ఆయన వ్యాఖ్యానించారు.

స్పీకర్ హక్కులు సభ మొత్తానికి చెందుతాయని, ఈ విధంగా మాట్లాడడం సరికాదని అన్నారు. స్పీకర్ హక్కుల పరిరక్షించేది తమరు కాదని అమిత్ షా సెటైర్లు వేశారు. కాగా ఈ వ్యాఖ్యలపై స్పీకర్ ఓం బిర్లా కూడా స్పందించారు.

తనపైనా, సభలోని ఇతర సభ్యులు ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదని, తాను ఇదే కోరుకుంటున్నానని అన్నారు. స్పీకర్ స్థానంపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేయకూడదని వ్యాఖ్యానించారు.ఇండియా కూటమి పక్షాల నిరసన మధ్య కేంద్రప్రభుత్వం వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును లోక్‌సభలో మైనార్టీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ప్రవేశపెట్టారు. తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ముస్లిం సమాజం మెచ్చుకునేదిగా ఉందన్నారు. వక్ఫ్ బోర్డు చట్టంలో ఉన్న లొసుగులను సరిచేయడం కోసమే ఈ బిల్లు తీసుకొచ్చామన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ బోర్డు చట్టాన్ని సరిగ్గా రూపొందించ లేదన్నారు.

ప్రస్థానం

శుక్రవారం 09-08-2024

# సంపాదకీయం

శుక్రవారం 09-08-2024 ప్రస్థానం

## ఎందుకు వినేశ్ పై వేటు...

100 గ్రాముల బరువు ఎక్కువగా ఉందని వినేశ్ ఫోగట్‌పై అనర్హత వేటు వేసిన వార్త దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఇవేం రూల్స్ అని అంతా పెదవి విరుస్తున్నారు. ఈ నిబంధనల విషయంలో వాళ్లు చాలా స్ట్రిక్ట్‌గా ఉన్నారు రెజ్లింగ్ ఫెడరేషన్ కూడా ఇప్పటికే వెల్లడించింది. అయితే...అంతకు ముందు రోజు రాత్రి వినేశ్ ఫోగట్ బరువు తగ్గేందుకు చాలా శ్రమించింది. కానీ అనర్హత వేటు నుంచి తప్పించుకోలేకపోయింది. అసలు ఒలింపిక్స్‌లో ఈ బరువుకి ఎందుకంత ప్రియార్టీ ఇస్తారు..? వినేశ్ ఫోగట్ బరువు తగ్గించుకోడానికి ఎందుకంత కష్టపడింది..? అనే చర్చ కూడా జరుగుతోంది. సాధారణంగా ఒలింపిక్స్‌లో పాల్గొనే క్రీడాకారులకు తమ ఆటను బట్టి వెయిట్ కేటగిరీలు ఉంటాయి. రెజ్లర్లు, బాక్సర్‌లతో పాటు అందరికీ ఇవి వర్తిస్తాయి. రూల్స్ ప్రకారం వాళ్లు చెప్పినంత బరువు మాత్రమే ఉండాలి. కాస్త ఎక్కువున్నా సరే వెంటనే పోటీ నుంచి తప్పించేస్తారు. అందుకే చాలా మంది క్రీడాకారులు ఇలాంటి పోటీల్లో పాల్గొనే ముందు బరువు తగ్గేందుకు తీవ్రంగా శ్రమిస్తుంటారు. కిలోల కొద్దీ బరువు తగ్గిన వాళ్లూ ఉన్నారు. ఇక రెజ్లింగ్ విషయంలో ఈ రూల్స్ మరింత కఠినంగా ఉంటాయి. యునైటెడ్ వరల్డ్ రెజ్లింగ్ ప్రకారం రెజ్లింగ్ పోటీ జరిగే ఉదయమే అందరి బరువునీ చెక్ చేస్తారు. అయితే..అంతకు ముందే రెజ్లర్లకు వైద్య పరీక్షలు చేస్తారు. ఆ తరవాత ఒక్కొక్కరి బరువు పరిశీలిస్తారు. మొదటి రోజున దాదాపు అరగంట పాటు వెయిట్ చెక్ చేస్తారు. ఈ అరగంటలో రెజ్లర్లు ఎన్ని సార్లైనా తమ బరువు చెక్ చేసుకోవచ్చు. రెండో రోజున మరో 15 నిముషాల పాటు లివతిణష్ట్ర-తిని ప్రక్రియ జరుగుతుంది. ఈ సమయంలోనే వాళ్ల ప్రమాణాలకు తగ్గట్టుగా లేకపోతే పోటీ నుంచి తప్పిస్తారు. వినేశ్ ఫోగట్ విషయంలో ఇదే జరిగింది. అయితే...సాధారణంగా ఆమె బరువు 55-56 కిలోల వరకూ ఉండేది. ఎప్పుడైతే 50 ఎణ కేటగిరీలో పోటీ చేయాలని నిర్ణయించుకుందో అప్పుడే బరువు తగ్గాల్సి వచ్చింది. అంటే దాదాపు 5-6 కిలోల వరకూ తగ్గిపోవాలి. అందుకే ఆ స్థాయిలో శ్రమించింది. కానీ...డీహైడ్రేషన్‌కి గురైంది. రూల్స్ ప్రకారం పోటీ చేస్తున్న అన్ని రోజుల్లోనూ అథ్లెట్ అదే బరువుని మెయింటేన్ చేయాల్సి ఉంటుంది. సాధారణంగా రెజ్లింగ్ పోటీలు రెండు రోజులు జరుగుతాయి. ఈ రెండు రోజుల్లోనూ వినేశ్ ఫోగట్ బరువు 50 కిలోలుగానే ఉండాలి. కానీ రెండో రోజు 100 గ్రాములు ఎక్కువగా ఉండడం వల్ల ఆమెపై అనర్హతా వేటు వేశారు. బరువు విషయంలో చాలా స్ట్రిక్ట్‌గా ఉన్నారు, సమయం అడిగినా ఇవ్వలేదు - వినేశ్ ఫోగట్ అనర్హతా వేటుపై రెజ్లింగ్‌లో మొదటి రోజు ఫస్ట్ రౌండ్ నుంచి సెమీ ఫైనల్స్ వరకూ జరుగుతాయి. ఆ తరవాత రెండో రోజు ఫైనల్ మ్యాచ్ నిర్వహిస్తారు. రిస్ ఒలింపిక్స్ 2024లో భారత్‌కు పెద్ద షాక్ తగిలింది. మహిళల 50 కేజీల విభాగంలో ఫైనల్స్ కు చేరిన వినేష్ ఫోగట్‌పై అనర్హత వేటు పడింది. ఇంకాసేపట్లో ఫైనల్స్‌లో అమెరికాకు చెందిన రెజ్లర్ సారా హిండెబ్రాండ్ తో ఢీ కొట్టాల్సిన సమయంలో ఆమె డిస్ క్వాలిఫై అయ్యారు. ఫైనల్స్ ఆడటానికి కాసేపటికి ముందు షాకింగ్ వార్త వెలుగులోకి వచ్చింది. వినేష్ ఫోగట్ డిస్క్వాలిఫై అయ్యారని భారత ఒలింపిక్స్ కమిటీ అధికారికంగా ప్రకటించింది. ఓవర్ వెయిట్ అంటే.. అధిక బరువు కారణంగా వినేష్ ఫోగట్‌పై అనర్హత వేటు పడింది. నిర్దేశిత బరువు కంటే ఆమె 100 గ్రాములు అధికంగా ఉండటం అనర్హత వేటుకు కారణమైంది. మహిళల రెజ్లింగ్ 50 కేజీల విభాగంలో వినేష్ పోటీ పడుతున్న విషయం తెలిసిందే. ఈ కేటగిరిలో పోటీపడే రెజ్లర్ 50 కేజీలు, లేదా అంతకంటే తక్కువ బరువును కలిగి ఉండాలి. నిబంధనల మేరకు ఓ 100 గ్రాముల మేరకు అధిక బరువును కలిగి ఉండొచ్చు. వినేష్ ఫోగట్ మాత్రం 50 కేజీలకు మించి బరువును కలిగి ఉండడంతో.. అదే ఆమె పై అనర్హత వేటుకు కారణమైందని ఒలింపిక్స్ కమిటీ వెల్లడించింది.మంగళవారం రాత్రి ఆమె రెండు కేజీల వరకు బరువు పెరిగినట్లు తెలుస్తోంది. మొత్తంగా 52 కేజీల బరువును కలిగి ఉన్నట్లు చెబుతున్నారు. దీన్ని 50 కేజీల లోపు వరకు తగ్గించుకునేందుకు మంగళవారం రాత్రంతా నిద్రాహారాలు కూడా మానివేశారు. బరువు తగ్గేందుకు తను చాలా ప్రయత్నించిందంట. రాత్రి గంటలపాటు స్టీమింగ్ రూంలో కూర్చుందంట. రన్నింగ్, స్కిప్పింగ్‌తో పాటు సైక్లింగ్ కూడా చేసిందంట. అలాగే, తన జుట్టు, గోళ్లను కూడా కత్తిరించిందంట. అలాగే రక్తాన్ని కూడా తీసిందట. అయినప్పటికీ ఆమె బరువు 50 కిలోల 100 గ్రాముల కంటే ఎక్కువగా ఉన్నట్లు తేలింది. దీంతో ఆమెపై అనర్హత వేటు పడింది. కాస్తలో బంగారు పతకం మిస్ అయిన వినేష్ విజయం వెనుక ఆమె డైట్ రహస్యం ఏమిటో తెలుసుకుందాం..వినేష్ ఫోగట్ డైట్ ప్లాన్ చాలా కఠినంగా ఉంటుంది. ఆమె స్వీట్లకు, నెయ్యికి చాలా దూరంగా ఉంటుంది. అధిక ప్రోటీన్, పోషకాలను కలిగి ఉన్న ఆహారాన్ని తీసుకుంటారు. ఈ ఆహారం ఆమెకు తక్షణ శక్తిని అందజేస్తుందివినేష్ రోజు ఎల్లప్పుడూ పోషకమైన భోజనంతో ప్రారంభమవుతుంది. ఆమె అల్పాహారంలో సాధారణంగా గుడ్లు, వోట్స్, పండ్లు ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో పప్పులు, కూరగాయలు, రోటీలు తింటుంది. ఆమె సాయంత్రం స్నాక్ కోసం డ్రై ఫ్రూట్స్, ప్రోటీన్ షేక్ తీసుకుంటుంది. ఆమె రాత్రి భోజనంలో సూప్, సలాడ్ వంటి తేలికపాటి ఆహారాన్ని ఇష్టపడుతుంది.వినేష్ ఒక్కసారిగా ఎక్కువ ఆహారం తీసుకోరు. ఆమె తన ఆహారాన్ని కొద్ది కొద్దిగా రోజుకు 4-5 సార్లు తింటుంది. ఇది ఆమె జీవక్రియను వేగవంతం చేస్తుంది. వినేష్‌కి పాలు, పెరుగు అంటే చాలా ఇష్టం. రోజూ ఉదయం, సాయంత్రం కలిపి నాలుగు నుంచి ఐదు లీటర్ల పాలు తాగుతుంది.

# విశాఖలో గేట్లు బార్లా తెరిచాశారా...

విశాఖపట్టణం, ఆగస్టు 8, ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత ఇప్పుడిప్పుడే వైసిపి కోలుకుంటోంది. ఇప్పుడిప్పుడే పార్టీ శ్రేణులు గాడిలో పడుతున్నాయి. అయితే ఓటమి మాత్రం నేతల్లో నైరాశ్యం పెంచింది. కోలుకొని పూర్వవైభవం సాధిస్తుందని ఎక్కువమంది భావించడం లేదు. అధినేత జగన్ వైఖరి భిన్నంగా ఉండడమే అందుకు కారణం. పైగా జాతీయస్థాయి రాజకీయాలు ఏపీపై ప్రభావం చూపుతున్నాయి. అందుకే పార్టీలో ఉండడం కంటే.. వేరే పార్టీలో చేరడం ఉత్తమమని చాలామంది ఒక నిర్ణయానికి వస్తున్నారు. అధికార పార్టీ నుంచి గ్రీన్ సిగ్నల్ వస్తే ఆ పార్టీలో చేరిపోతున్నారు. 2019 ఎన్నికల్లో 151 స్థానాలు విజయం సాధించింది వైసిపి. 2024 ఎన్నికలకు వచ్చేసరికి సీన్ మారింది. కేవలం 11 స్థానాలకు మాత్రమే ఆ పార్టీ పరిమితం అయ్యింది. క్యాడర్ కు ఊహించని పరాజయం ఎదురు కావడంతో ఒక రకమైన ఆందోళన కనిపిస్తోంది. దీంతో స్థానిక ప్రజాప్రతినిధులు సైతం వైసీపీని వీడెందుకు సిద్ధపడుతున్నారు. పెద్ద నేతలు సైతం ఇప్పటికే పార్టీని వీడెందుకుసిద్ధంగా ఉన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే కేశినేని నాని రాజకీయాల నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించారు. సినీ నటుడు అలీ వైసీపీకి గుడ్ బై చెప్పారు. గుంటూరు జిల్లాకు చెందిన ఇద్దరు నేతలు కిలారి రోశయ్య, మద్దాలి గిరి వైసిపికి రాజీనామా ప్రకటించారు. ప్రకాశం జిల్లాకు చెందిన శిద్దా రాఘవరావు సైతం పార్టీని వీడారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు ప్రత్యక్ష రాజకీయాలకు దూరం కానున్నారు. ఆయన కుమారుడును టిడిపిలోకి పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చాలామంది వైసీపీ సీనియర్లు రాజకీయాల నుంచి తప్పుకోవడానికి సిద్ధపడుతున్నారు వైసీపీ నుంచి చేరికల విషయంలో కూటమి పార్టీలు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకుంటున్నాయి. గత ఐదేళ్లుగా వైసిపి హయాంలో ఇబ్బంది పెట్టిన నేతలను చేర్చుకోకూడదని భావించాయి.కానీ విశాఖ జిల్లాలో ఎన్నికల దృష్ట్యా స్థానిక వైసిపి ప్రజాప్రతినిధులను కూటమి పార్టీల్లోకి రప్పించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు సమాచారం. అందులో భాగంగా విశాఖ నగరపాలక సంస్థలో ఐదుగురు వైసిపి కార్పొరేటర్లు జనసేనలో చేరారు. ఇప్పటికే 12 మంది కార్పొరేటర్లు వైసీపీని వీడారు. ఈ ఐదుగురితో కలుపుకుంటే ఆ సంఖ్య 17 కు చేరనుంది. అదే జరిగితే విశాఖ నగరపాలక సంస్థ టిడిపి కూటమి కైవసం చేసుకోవడం ఖాయం.మరోవైపు విశాఖ నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు జరగనున్నాయి. విజయవాడ, కర్నూలు నగరపాలక సంస్థల్లో జరిగిన స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో వైసిపి విజయం సాధించింది. వాస్తవానికి అక్కడ వైసీపీకి సంపూర్ణ మెజారిటీ ఉంది. టిడిపి కూడా పెద్దగా పట్టించుకోలేదు. అయితే స్టాండింగ్ కమిటీ ఎన్నికల్లో గెలిచేసరికి వైసిపి సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటోంది. అందుకే విశాఖ స్టాండింగ్ కమిటీ ఎన్నికల విషయాన్ని టిడిపి కూటమి సీరియస్ గా తీసుకుంది. కార్పొరేటర్లు పార్టీలో చేరిన తర్వాత పవన్ సైతం ఇదే విషయాన్ని ప్రస్తావించారు.విశాఖ స్థాయి సంఘఎన్నికల్లో టిడిపి కూటమి గెలవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.ప్రస్తుతం విశాఖలో రెండు ఎన్నికలు జరగనున్నాయి. ఒకటి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు, రెండోది స్థానిక సంస్థలకు సంబంధించి ఎమ్మెల్సీ ఉప ఎన్నిక. ఇప్పటికే వైసీపీ మాజీమంత్రి బొత్స సత్యనారాయణ ను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఈనెల 30న పోలింగ్ జరగనుంది. కూటమి పార్టీలు మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద అభ్యర్థిత్వాన్ని దాదాపు ఖరారు చేసినట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే విశాఖలో వైసిపి ప్రజాప్రతినిధుల చేరికలు పెరగడం విశేషం.

క్యాంప్ పాలిటిక్స్... ప్రారంభం

జిల్లాలో రాజకీయ వాతావరణం.. టోటల్ ఏపీనే వేడిఎక్కింది. అటు ఉ ఎఓఅ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు, ఇటు స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం సాధించేందుకు అధికార ఎన్డీఏ కూటమి ప్రతిపక్ష వైసీపీ వ్యూహ ప్రతివ్యూహాలు పన్నుతున్నాయి. ఎలాగైనా ఈ రెండు ఎన్నికల్లో గెలిచి తీరాలనే లక్ష్యంతో అప్పుడే క్యాంప్ రాజకీయాలు మొదలుపెట్టాయి. 97 మంది కార్పొరేటర్లు ఉన్న జీవీఎంసీలో 10 వార్డులకు ఒకరు చొప్పున మొత్తం 10 మందిని స్టాండింగ్ కమిటీగా ఎన్నుకుంటారు. బుధవారం జరిగే ఈ ఉ ఎఓఅ స్టాండింగ్ కమిటీ ఎన్నికలో క్లీన్ స్వీప్ చేయాలని అటు కూటమి, ఇటు వైసీపీ నేతలు వ్యూహ ప్రతి వ్యూహాల్లో బిజీగా ఉన్నారు. ఇప్పటికే వైసీపీకి చెందిన 12 మంది టీడీపీ, జనసేన వైపు వెళ్లారు. తాజాగా విశాఖకు చెందిన ఐదుగురు వైసీపీ కార్పొరేటర్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరారు. మరికొంత మంది వైసీపీ కార్పొరేటర్లను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. దీంతో ఉఎఓఅ స్టాండింగ్ కమిటీ ఎన్నిక రసకందాయంలో పడింది. బలం లేకపోయినా అక్రమంగా గెలిచేందుకు టీడీపీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు ఎంపీ విజయసాయిరెడ్డిమరోవైపు విశాఖ స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఉపఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇప్పటికే ఈ ఎన్నికని పాలక, ప్రతిపక్ష పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ అభ్యర్థిత్వాన్ని ఇప్పటికే వైసీపీ ఖరారు చేసింది. ఆర్థికంగా, సామాజికంగా బలమైన నేత కావడం.. స్థానిక సంస్థల ప్రతినిధులను ప్రభావితం చేయగలుగుతారన్న నమ్మకంతో బొత్సవైపే వైసీపీ అధినేత జగన్ మొగ్గ చూపారు. టీడీపీ అభ్యర్థిగా పీలా గోవింద్ పేరు దాదాపు ఖరారయ్యే అవకాశం ఉంది.సంఖ్యా పరంగా చూస్తే విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ కంటే వైసీపీకి మూడురెట్ల బలం ఉంది. కానీ కూటమి నేతలు ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టారు. టీడీపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ నివాసంలో సమావేశానికి అరకు, పాడేరు నుంచి దాదాపు 60 మంది వైసీపీ జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు హాజరయ్యారు. మరికొంతమందిని టచ్‌లోకి తెచ్చుకునే వ్యూహాల్లో ఉన్నారు కూటమి నేతలు. అటు.. వైసీపీ సైతం అప్రమత్తమైంది. ఓటు హక్కు ఉన్న సభ్యులతో వైసీపీ అధినేత జగన్ బుధవారం సమావేశం కానున్నారు. అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో వైసీపీ నేతలతో ఇప్పటికే బొత్స భేటీ అయ్యారు. బలం లేకపోయినప్పటికీ డబ్బుతో ఓట్లు కొనాలని చంద్రబాబు చూస్తున్నారనీ.. ఇది మంచి పద్ధతి కాదనీ అన్నారు బొత్స సత్యనారాయణ.మొత్తంగా ఇరువర్గాల వ్యూహ, ప్రతివ్యూహాలతో రాజకీయం రంజుగా సాగుతోంది. పోటాపోటీ సమావేశాలు, శిబిరాలతో రాజకీయం హాట్ హాట్‌గా నడుస్తోంది.

# నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్

విజయవాడ, ఆగస్టు 8, ఆంధ్రప్రదేశ్‌లో నామినేటెడ్ పోస్టుల భర్తీపై ఫోకస్ పెట్టింది. గత ఐదేళ్లు పార్టీ నేతలు పని చేసిన విధానం, ఎన్నికల్లో గెలుపు కోసం చేసిన పనులు, భవిష్యత్ అవసరాలు, ఇలా చాలా అంశాలను బేరీజు వేసుకొని ఈ పోస్టులు భర్తీకి కసరత్తు చేస్తోంది. మరో వారం పదిరోజుల్లో ఈ జాబితాపై క్లారిటీ రానున్నట్టు సమాచారం. పార్టీలో ఎవరికి ఏ నామినేటెడ్ పోస్టు వస్తుందనే విషయం పక్కన పెడితే... అసలు కూటమి పార్టీల మధ్య సర్దుబాటు మెయిన్ టాస్క్‌గా ఉంది. కూటమి ఏర్పాటు నుంచి ఇప్పటి వరకు ఎన్ని విమర్శలు ఎన్ని ఆరోపణలు వచ్చినా ప్రత్యర్థులు ఎంతలా కవ్వించినా కూటమి నేతలు ఎక్కడా గీత దాటకుండా పని చేస్తూ వచ్చారు. ఇకపై కూడా అలానే ఉండాలన్న ఆలోచనతో ఉన్నారు. సీట్ల సర్దుబాటు నుంచి మంత్రి వర్గ విస్తరణ వరకు అన్ని విషయాల్లో సామరస్యపూరకంగా ప్రక్రియ పూర్తి చేశారు. ఇప్పటి వరకు చేసిందంతా కూడా కీలకమైన నేతల మధ్య పదవీ పంపకాలు కాబట్టి అంతా సర్దుబాటు చేసుకున్నారు. కానీ ఇప్పుడు ఈ నామినేటెడ్ పోస్టు భర్తీ పార్టీలో చాలా కీలకం. భవిష్యత్ నాయకత్వాన్ని తయారు చేసుకోవాడనికి ఇదో వేదికగా ఉపయోగపడుతుంది. అందుకే దీని కోసం అన్ని పార్టీల నేతలు ఎప్పటి నుంచో ఎదురు చూస్తుంటారు. అధికారంలో తమ పార్టీ ఉంటే ఏదో ఒక నామినేటెడ్ పదవి తెచ్చుకుంటే భవిష్యత్ లీడర్‌గా ఎదగవచ్చని ఆశపడుతుంటారు. అలాంటి ఆశలు ఉన్న నేతలు వేలల్లో ఉంటారు. కానీ నామినేటెడ్ పదువులు మాత్రం చాలా తక్కువగానే ఉంటాయి. ఒకే పార్టీ అధికారంలో ఉంటే మాత్రం అన్నీ ఒకే పార్టీకి వస్తాయి. కాబట్టి అక్కడ సమస్య ఉండదు. కానీ ఏపీలో పరిస్థితి పూర్తిగా భిన్నం. ఇక్కడ మూడు పార్టీలతో కలిసిన కూటమి అధికారంలో ఉ ంది. అందుకే ఇక్కడ నామినేటెడ్ పదవుల కోసం టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే ఎక్కువ సీట్లు గెలుచుకున్న టీడీపీకి అధిక భాగం దక్కనున్నాయి. తర్వాత జనసేనకు ప్రయార్టీ ఉంటుంది. అనంతరం బీజేపీ నేతలకు ఇస్తారు. అయితే అది ఏ నిష్పత్తిలో ఉండాలనేది అసలు మేటర్. దీని కోసం మూడు పార్టీల అగ్రనేతలు ఓ ఫార్ములా ఆలోచించారని సమాచారం అందుతోంది. ఎక్కువ సీట్లు ఉన్న టీడీపీకి 60 శాతం వరకు నామినేటెడ్ పదువులు ఇవ్వాలని తర్వాత జనసేనకు 25 శాతం, బీజేపీకి 15 శాతం పదవులు కట్టబెట్టాలని ఆలోచన చేస్తున్నారని ప్రచారం నడుస్తోంది. అలాంటిదేమీ లేదని టీడీపీ నుంచి అందుతున్న సమాచారం. బీజేపీ, జనసేనకు 20 శాతం వరకు మాత్రమే పదవులు ఇస్తారని అంటున్నారు. పోటీ చేసిన సీట్ల ప్రకారమే ఈ పంపిణీ ఉంటుందని అంటున్నారు. మరో వారం పదిరోజుల్లోనే వీటన్నింటిపై క్లారిటీ వస్తుందని చెబుతున్నారు. అప్పటి వరకు ఎవరికి నచ్చిన నెంబర్ వాళ్లు చెబుతుంటారని వాటిని నమ్మొద్దని కేడర్‌కు సూచిస్తున్నారు. టీడీపీ అధినేత మాత్రం ఎంత శాతం తమకు దక్కినా వాటిలో పార్టీకి ఆయా నేతలు చేసిన పనితీరు ఆధారంగానే పదవులు ఇవ్వాలని భావిస్తున్నారట. ఇప్పటికే దీనిపై కసరత్తు ప్రారంభించారని వివిధ మార్గాల్లో సమాచారం తెప్పించుకుంటున్నారని ఆయా ప్రాంతాల్లో కేడర్ అభిప్రాయాలు కూడా తీసుకుంటున్నారని అంటున్నారు. ఆ ప్రాంతాల్లో పార్టీ కోసం ఎవరు ఎలా కష్టపడ్డారు... ఎవరికి ఎలాంటి పదవి ఇస్తే పార్టీకి మేలు జరుగుతుందనే విధంగా అభిప్రాయప సేకరణ జరుగుతోందట. వీలైనన్ని మార్గాల్లో రిపోర్ట్స్ తెప్పించుకుంటున్నారని అంటున్నారు. గత ఎన్నికల్లో ఈ మార్గాల ద్వారానే సమాచారం తెప్పించుకొని ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎంపిక చేశారు. విజయం సాధించి అధికారంలోకి వచ్చారు. ఇప్పుడు కూడా అదే స్ట్రాటజీని అనుసరిస్తున్నారు చంద్రబాబు నామినేటెడ్ పదవుల భర్తీ కోసం రాష్ట్ర స్థాయి లీడర్ నుంచి క్షేత్రస్థాయిలో పని చేసే కేడర్ వరకు అందరి అభిప్రాయాలు తీసుకుంటున్నారట. అదే టైంలో కూటమి నేతలతో కూడా మాట్లాడుతున్నారని తెలుస్తోంది. పని తీరుతోపాటు ప్రాంతీయ, సామాజిక సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకుంటున్నారు. ఈ పోస్టుల భర్తీ ఒకేసారి కాకుండా విడతల వారీగా చేపట్టాలని ఆలోచన చేస్తున్నారు.

# దళారులపై కేసులు

తిరుమల, ఆగస్టు 8, తిరుమల శ్రీవారి దర్శనం కోసం తరలివచ్చే భక్తులకు గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన శ్రీవాణి ట్రస్ట్ విధానంపై నూతన ప్రభుత్వం లోతైన విచారణ చేపట్టింది. ఆన్‌లైన్‌లో దర్శన టిక్కెట్లను బుక్ చేసుకునేందుకు మధ్యవర్తులను సంప్రదించవద్దని టీటీడీ భక్తులకు మరోసారి విజ్ఞప్తి చేసింది.గత వైసీపీ ప్రభుత్వం తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి నిర్ణయంతో శ్రీవేంకటేశ్వర ఆలయ నిర్మాణ ట్రస్ట్ (శ్రీవాణి)ని ఏర్పాటు చేశారు. ట్రస్ట్‌కు రూ.10000 చెలిస్తే ఒక వ్యక్తి స్వామి వారి బ్రేక్ దర్శనం కల్పిస్తారు. రూ.10వేలు కాకుండా టికెట్‌కు అదనంగా రూ.500 చెల్లించాల్సి ఉంటుంది. ఈ విధానంతో కోట్ల రూపాయలు శ్రీవారి ఆలయానికి విరాళంగా అందాయి. అదే టైంలో ఈ విధానంపై వివాదాలు కూడా అన్నే ఉన్నాయి. ఈ ట్రస్ట్‌పై అనేక ఆరోపణలపై నూతన ప్రభుత్వం లోతైన విచారణ చేపట్టింది. టీటీడీ ఈవో శ్యామలరావు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి ఆధ్వర్యంలో సాంకేతికంగా ఆరోపణలుకు కారణమైన అంశాలను వెలుగులోకి తెచ్చే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటికే శ్రీవాణి ట్రస్ట్ కోటా టికెట్లు తగ్గించి సామాన్య భక్తులకు దర్శనం కల్పించే ఆలోచన చేశారు. గతంలో జరిగిన దర్శనాలకు సంబంధించి వెరిఫికేషన్‌లో 545 మంది యూజర్ల ద్వారా దాదాపు 14,449 అనుమానిత శ్రీవాణి లావాదేవీలు జరిగినట్లు టీటీడీ గుర్తించి వాటిపై నిఘా పెట్టింది. అటువంటి వాటినీ బ్లాక్ చేసి వారికి మెసేజ్ ఫార్వార్డ్ చేసింది. కొంతమంది వినియోగదారులు 225 శ్రీవాణి టికెట్లను బుక్ చేసుకున్నారు. ఈ అనుమానిత వ్యక్తులు దర్శనానికి వచ్చినప్పుడల్లా టీటీడీ విజిలెన్స్ తనిఖీలు చేస్తోంది.దర్శనం, సేవలు, వసతి బుకింగ్‌లలో నకిలీ ఐడీలతో దర్శనానికి వచ్చే యాత్రికులను కూడా టీటీడీ విజిలెన్స్ గుర్తిస్తోంది. అవకతవకలకు పాల్పడే వారిపై టీటీడీ క్రిమినల్ చర్యలు తీసుకుంటుంది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం నిరీక్షించే భక్తులకు మధ్యవర్తులు, దళారులు వివిధ రకాల మోసాలకు పాల్పడి భక్తులని మోసం చేస్తున్నారు. భక్తులకు తెలిసి కొన్ని జరుగుతుంటే తెలియకుండా చాల జరుగుతుండడం విశేషం. వీటిని తిరుమల దర్శనం సమయంలో విచారణలో బయటపడుతు ంది. అందువల్ల యాత్రికులు మధ్యవర్తుల వద్దకు వెళ్లవద్దని, ఆన్‌లైన్ లేదా కరెంట్ బుకింగ్ ద్వారా దర్శనం టిక్కెట్లను బుక్ చేసుకోవాలనిటీటీడీ విజ్ఞప్తి చేస్తోంది. భక్తులు ఈ విషయాన్ని గమనించిదళారులపట్ల,మోసపూరిత వెబ్ సైట్లు, ఆన్ లైన్ సెంటర్ల పట్లఅప్రమత్తంగా ఉండాలని టిటిడి భక్తులకు విజ్ఞప్తి చేస్తోంది.

# కొడాలి, వల్లభనేని... జంప్..?

విజయవాడ, ఆగస్టు 8, కొడాలి నాని ఏపీలో ఉన్నారా? ఉంటే ఎక్కడున్నారు? ఆయన ఎందుకు మీడియా ముందుకు రావడం లేదు?మునుపటిలా ఎందుకు విమర్శలు చేయడం లేదు? కనీసం వైసీపీ సమావేశాలు ఎందుకు పెట్టడం లేదు? ఏపీ పొలిటికల్ సర్కిల్లో కొడాలి నాని హాట్ టాపిక్ గా మారుతున్నారు. వైసిపి హయాంలో టిడిపి నేతల పై విరుచుకు పడడంలో కొడాలి నాని స్టైల్ వేరు. ముఖ్యంగా చంద్రబాబుతో పాటు లోకేష్ పై తీవ్రస్థాయిలో విమర్శలు చేసేవారు.వారిపై అనుచిత వ్యాఖ్యలు కూడా చేసేవారు. నాలుగుసార్లు గుడివాడ నుంచి గెలిచిన కొడాలి నాని.. ఐదోసారి కి వచ్చేసరికి మాత్రం చతికిల పడ్డారు. ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయారు. వెనిగండ్ల రాము అనే ఎన్ఆర్ఐ అభ్యర్థిని చంద్రబాబు ఓడించారు. ఈసారి ఎన్నికల్లో కుప్పం నుంచి చంద్రబాబు ఓడకపోతే తాను రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ చేశారు కొడాలి నాని. అదే విషయంపై తెలుగు యువత పెద్ద పోరాటమే చేసింది. ఫలితాలు వచ్చిన తర్వాత టిడిపి యువనేతలు కొడాలి నాని ఇంటిని చుట్టుముట్టారు. ఎప్పుడు రాజకీయ సన్యాసం చేస్తావు అంటూ ప్రశ్నించారు. కొడాలి నాని స్పందించకపోయేసరికి ఆయన ఇంటిపై కోడిగుడ్లతో దాడి చేశారు.ఒకటి రెండుసార్లు తప్ప కొడాలి నాని ఇప్పుడు బయటకు రావడం లేదు. అసలు ఆయన ఏపీలో కనిపించడం లేదు. హైదరాబాదులోనే ఎక్కువగా గడుపుతున్నట్లు తెలుస్తోంది. కనీసం ఆయన ఎక్కడున్నారో అన్న ఆచూకీ ప్రధాన అనుచరులకు తప్ప.. మరి ఎవరికీ తెలియడం లేదు. దీంతో వైసీపీలోనే ఒక రకమైన గందరగోళం నడుస్తోంది.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే కృష్ణాజిల్లాకు చెందిన వల్లభనేని వంశీ మోహన్ పై దృష్టి పెట్టింది. ఆయనపై పాత కేసులను తిరగతోడింది. అరెస్టు చేసేందుకు ప్రయత్నించింది. కానీ ఆయన విదేశాలకు పారిపోయినట్లు ప్రచారం సాగుతోంది. గన్నవరంలో టిడిపి కార్యాలయం పై దాడి కేసులు ఆయన 71 వ నిందితుడిగా ఉన్నాడు. వైసీపీ కీలక నేతలు ఈ కేసులో అరెస్ట్ అయ్యారు. వల్లభనేని వంశీ కోసం మూడు ప్రత్యేక పోలీస్ బృందాలు హైదరాబాద్ వెళ్లాయి. కానీ ఆయన అక్కడ చిక్కలేదు. ఆయన దేశంలో ఉంటే మాత్రం తప్పకుండా అరెస్టు చేస్తారు. కనీసం లుక్ ఔట్ నోటీసులు అందుకోకుండా ఆయన విదేశాలు వెళ్లిపోయినట్లు తెలుస్తోంది. అందుకే ఇప్పుడు కూటమి ప్రభుత్వం దృష్టి కొడాలి నాని పై పడినట్లు సమాచారం.రాష్ట్రంలో ప్రభుత్వం



మారిన మరుక్షణం.. గుడివాడలో కొడాలి నాని అరాచకాలు ఇవి అంటూ టిడిపి శ్రేణులు ప్రచారం ప్రారంభించాయి. కొడాలి నాని అనుచరుల చేతుల్లో ఉన్న భూములను విడిపించి అసలైన యజమానులకు అందించే ప్రయత్నం చేసింది. అయితే ఈ కేసుల్లో కొడాలి నానిని అరెస్టు చేస్తారని ప్రచారం సాగింది. అందుకే ఆయన గుడివాడను విడిచి ఎక్కువగా హైదరాబాదులో ఉంటున్నట్లు టాక్ నడుస్తోంది. అయితే ఆయన ఎక్కడ ఉన్నారు? ఏం చేస్తున్నారు? అన్నది మాత్రం తెలియడం లేదు.గత ఐదు సంవత్సరాలుగా కొడాలి నాని దర్జా వెలగబెట్టారు.

ముఖ్యంగా వైసీపీ నేత జగన్ చేపట్టే ప్రతి కార్యక్రమంలో నాని ఉండేవారు. కానీ ఎన్నికల్లో వైసీపీ ఓడిపోయిన తర్వాత రెండు మూడు సార్లు మాత్రమే కనిపించారు. గుడివాడలో సైతం వైసీపీ కార్యాలయానికి రావడం లేదు. ఓటమిపై సమీక్షించలేదు. ఇప్పుడు అనుచరులకు తెలియకుండా హైదరాబాదులో గడుపుతున్నట్లు తెలుస్తోంది. వల్లభనేని వంశీ ఎపిసోడ్ పక్కకు వెళ్లడంతో.. నాని పై ఫోకస్ పెట్టారని సమాచారం. మరో రెండు రోజుల్లో కీలక పరిణామాలు జరగబోతున్నాయని ప్రచారం జరుగుతోంది. అందులో వాస్తవం ఎంత ఉందో తెలియాలి.

# భూకబ్జాలపై గోపవరం తహసిల్దార్ కార్యాలయం ఎదుట సిపిఐ ధర్నా

బద్వేలు,గత ప్రభుత్వ హయంలో జరిగిన భూకబ్జాలపై సీపీఐ ధర్నా చేపట్టింది.ఈ ధర్న కార్యక్రమం బద్వేల్ ఏరియా కార్యవర్గ సభ్యులు పివి రమణ అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని గోపవరం మండలంలోని ముఖ్యముగా మడకల వారిపల్లి పంచాయతీ, మరియు, బె తాయిపల్లి, బెడుసుపల్లి, పంచాయతీలలో వందలాది ఎకరాలు భూ కబ్జాదారులు భూమిని కబ్జా చేసి కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్న పట్టించుకో రెవెన్యూ అధికారులు మరి పేదోడు ప్రభుత్వ స్థలంలో రెండు సెంట్లులో గుడిసె వేసుకుంటే హుటా హుటిన రెవిన్యూ అధికారులు అక్కడికి చేరుకొని అక్కడ గుడిసె వేస్కున్నటువంటి గుడిసె వాసులను భయభ్రాంతులకు గురిచేసి వారిని భయపెట్టి ఆ స్థలాన్ని భూ కబ్జాదారులకు కట్టబెట్టే దిశగా రెవిన్యూ అధికారులు వ్యవహరించే తీరును సిపిఐ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. వారు మాట్లాడుతూ గోపవరం మండల పరిధిలోని మడకల వారి పల్లి గ్రామ పొలం సర్వే నెంబర్ 953 954 నంబర్లలో గతంలో ఔఊా లకు కేటాయించిన స్థలాలను మరియు పబ్లిక్ పర్పస్ ప్రజా అవసరాల నిమిత్తం ఉపయోగపడేటువంటి స్థలాలను సైతం కొంతమంది భూకబ్జాదారులు కోట్లాది రూపాయలు సొమ్ము చేసుకున్నప్పటికీ చోద్యం చూశారే తప్ప కబ్జాదారులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైనటువంటి చర్య అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు మరి పేదోడు అన్ని పన్నులు చెల్లిస్తూ బాడుగ ఇంట్లో ఉన్నప్పటికీ ప్రభుత్వ స్థలం లో గుడిసె వేసుకుంటే మరి రెవెన్యూ అధికారులు ఆ గుడిసవాసుల బెదిరించి రాత్రికి రాత్రులలో గుడిసెలు కూల్చివేసి నిప్పంటిచ్చేటువంటి ప్రయత్నం చేయడం సిగ్గుచేటని ఆయన అన్నారు గత ప్రభుత్వంలో భూకబ్జాలను మరియు భూకబ్జాదారులను గుర్తించి కబ్జాకు గురైనటువంటి భూములు మరియు ఇళ్ల స్థలాలు మరియు పబ్లిక్ పర్పస్లు మరియు ప్రభుత్వ స్థలాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రభుత్వ స్థలాలు రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకోవాలని ఆయన డిమాండ్ చేశారులేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఈ స్థలాలు గుర్తించి పేదలకు పంపిణీ చేసే కార్యక్రమం భారత కమ్యూనిస్టు పార్టీ తీసుకుంటుందని ఆయన రెవిన్యూ అధికారులు హెచ్చరించారు

# ప్రకాశం బ్యారేజీకి కొనసాగుతున్న వరద

## 40 గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

## పులిచింతల 11 గేట్లు ఎత్తడంతో భారీగా వరద

విజయవాడ,ఆగస్ట్8:విజయవాడలోని ప్రకాశం బ్యారేజీకి వరద నీటి ప్రవాహం అంతకంతకూ పెరుగుతోంది. శ్రీశైలం, నాగార్జునసాగర్, పులిచింతల ప్రాజెక్ట్ గేట్లను ఎత్తివేయడంతో ప్రకాశం బ్యారేజీలోకి వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. వరద నీరు అధికంగా ఉండటంతో బ్యారేజీ 40 గేట్లు ఆరు అడుగుల మేర,30 గేట్లు ఏడు అడుగుల మేరఎత్తి 2,74,200 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. ప్రకాశం బ్యారేజీ గేట్లు ఎత్తిన నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు. దిగువ ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండాలంటూ హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం బ్యారేజీ 2,88,191 క్యూసెక్కులుగా ఉంది. కాలువలకు 13,991 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం తమ్మిలేరు రిజర్వాయర్ లో వరద నీరు భారీగా వచ్చి చేరుతోంది. ఇన్ ఎ÷-లో 5256 క్యూసెక్కులు,అవుట్ ఎ÷-లో 5688 క్యూసెక్కులుగా ఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం 355 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 349.49 అడుగులకు చేరింది. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం కొంగువారిగూడెం ఎర్రకాల్వ జలాశయానికి వరద ప్రవాహం పెరుగుతోంది. రిజర్వాయర్ పూర్తి స్థాయి నీటిమట్టం 83.50 మీటర్లు కాగా, ప్రస్తుతం 82.30 మీటర్ల నీటిమట్టం చేరుకుంది. ప్రాజెక్ట్‌లోకి ప్రస్తుతం ఆరువేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్ట్ నాలుగు గేట్లు ద్వారా 6500 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఇకపోతే పల్నాడు జిల్లాలో పులిచింతల ప్రాజెక్టుకు నాగార్జున సాగర్ నుంచి వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో 11 గేట్లు ఎత్తి 2.30 లక్షల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. పులిచింతలకు ఎగువ నుంచి 2.45 లక్షల క్యూసెక్కుల వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. విద్యుదుత్పత్తి కోసం 15 వేల క్యూసెక్కుల నీటిని మళ్లిస్తున్నారు. మిగతా నీటిని గేట్లు ఎత్తి ప్రకాశం బ్యారేజికి పంపిస్తున్నారు. పులిచింతల జలాశయం పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా.. ప్రస్తుత నీటి నిల్వ 31.89 టీఎంసీలుగా నమోదైంది. వరద వస్తుండటంతో అధికారులు నీటిమట్టాల్ని అలాగే కొనసాగిస్తూ వచ్చిన వరద నీటిని వచ్చినట్లు దిగువకు పంపిస్తున్నారు. వరద తగ్గుముఖం పట్టాక ప్రాజెక్టును పూర్తిస్థాయిలో నింపనున్నట్లు అధికారులు తెలిపారు.

# కుటుంబ బంధం అవసరం ! (ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,ఆగస్ట్8: ఆవు తనకు కట్టిన పలుపుతాడు తెంచుకొని వెళ్ళిపోవాలనుకుని అటు, ఇటు చుట్టూ తిరుగుతుంది. చివరకు తన పరిధి తాను తెలుసుకుని చతికిలపడుతుంది. మన నిస్సహాయతను మనం తెలుసుకోవాలి. అదే సమయంలో మనల్ని ఇలా ఉంచినవాడి గొప్పదనాన్ని గ్రహించాలి. ఎవరిమీదో కోపం వస్తుంది. ఎందుకో కోపం వస్తుంది. పారిపోవాలని అనిపిస్తుంది. తాళ్లతో కట్టి బంధించరెవరూ! అయినా వెళ్ళలేం. ఎందుకు, ఎవరు మనల్ని ఆపుతున్నారో తెలియదు.చూసిన ముఖాలే చూస్తూ, ఆడిన మాటలే ఆడుతూ, అదే తిండి తింటూ, నిద్రపోతూ తెల్లవారి లేచి మరో కొత్త సూర్యుడి కోసం ఎదురు చూస్తాం. ఇదే బంధం. మౌలికంగా మనిషి బతకడంలోనే బంధం ఉంది. అందం ఉంది. బంధాలు అందంగా ఉంటాయి. అవి ఇనుప గొలుసులైతేనేం, బంగారు గొలుసులైతేనేం- బంధాలు బయటకు కనిపించవు. తల్లి వెంట బిడ్డ, బిడ్డ వెంట తల్లి... ఆ బిడ్డ ఎదిగి తల్లి... అలా అందరూ కలిసి కుటుంబం. ఈ కుటుంబాలన్నీ ఈశ్వరుడివే.పరిస్థితులు అనుకూలంగా లేనప్పుడు మనసు వైరాగ్యానికి గురి అయినప్పుడు తట్టా బుట్టా సర్దుకుని ఎక్కడికైనా వెళ్ళిపోదాం అనిపిస్తుంది. కానీ, అంతలోనే ఆగిపోవాలి అనిపిస్తుంది. కనపడకుండా ఆపేదెవరని ఆలోచిస్తే- మనవాళ్లే కాదు... మనమధ్యలో ఉండే బంధమే అనిపిస్తుంది. కుటుంబ బంధం అంత బలమైనది. అందులోనే అందం, ఆనందం ఉంది.

# జగన్ భద్రత కోసం 90 కోట్లా....

విజయవాడ, ఆగస్టు 8, గతం మాదిరిగా తనకు భద్రత కల్పించాలని మాజీ సీఎం జగన్ కోరుతున్నారు. న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. గత ఐదేళ్లుగా ఆయనకు అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండేది. కానీ ఏపీ ఎన్నికల్లో ఓటమి తర్వాత సీన్ మారింది. జగన్ కు కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కకపోవడంతో ప్రోటోకాల్ ప్రకారం భద్రతను తగ్గించింది. అయితే రాజకీయ దురుద్దేశంతోనే తనకు భద్రత తగ్గించారని జగన్ వాపోయారు. పలుమార్లు బాహటంగానే ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తరుణంలో తాజాగా ఆయన భద్రతను పెంచేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును ఆశ్రయించారు. దీంతో ఇది హాట్ టాపిక్ గా మారింది. జగన్ భద్రతపై చర్చ నడుస్తోంది. అసలు జగన్ కు ఎంత మంది భద్రత కల్పించేవారు? దాని కయ్యే ఖర్చు ఎంత? అన్నది ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య దీనిపై వార్ నడుస్తోంది. తాము నిబంధనల మేరకు నడుచుకున్నామని.. అందులో ఎటువంటి సక్సెస్ సాధింపు లేదని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ప్రకటించారు. ఇందులో ఎటువంటి రాజకీయ దురుద్దేశం లేదని తేల్చి చెప్పారు. అయితే తనకు ఎట్టి పరిస్థితుల్లో జూన్ 3 ముందు ఉన్నట్టుగానే భద్రత కల్పించాలని జగన్ వాదిస్తున్నారు. ఏకంగా హైకోర్టు తలుపు తట్టారు. న్యాయస్థానం తీర్పు ఎలా వస్తుందో చూడాలి. అయితే ఇప్పటికే జగన్ కు భద్రత ఎందుకు తగ్గింది? అందుకు గల కారణాలను ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. కోర్టుకు తెలియజేయనుంది. న్యాయస్థానానికి అన్ని వివరాలు తెలియజేసింది.జగన్ కు కల్పిస్తున్న భద్రత, అందుకు అయ్యే ఖర్చు వివరాలను బయటపెట్టారు ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణం రాజు. మాజీ సీఎం జగన్ భద్రతకు ఏటా 90 కోట్లు అవసరమా అని ప్రశ్నించారు. మొత్తం 900 మంది భద్రతా సిబ్బందికి నెలకు రూ. 7.50 కోట్లు ఖర్చవుతుందని.. ఏడాదికి 90 కోట్లు ఖర్చు అవుతుందని లెక్కలు చెబుతున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రాణాలకు ప్రజల వల్ల ముప్పు లేదని.. ప్రతిపక్షంలో ఉన్న ఆయన ప్రజలతో కలిసి వెళ్లాల్సిన సమయం వచ్చిందన్నారు. 900 మంది సెక్యూరిటీని పెట్టుకుంటే ఆయన ఎక్కడికి వెళ్ళగలరని?ప్రజలను ఎలా కలుస్తారని? ఆయనను ఎవరు ముట్టుకుంటారని రఘురామకృష్ణంరాజు ఎద్దేవా చేశారు.అంతటితో ఆగని రఘురామ విదేశాల్లో ఉన్న ఆయన కుమార్తెలకు భద్రత అవసరమా అంటూ ప్రశ్నించారు.మరోవైపు ఈ ఘటనపై హోం మంత్రి వంగలపూడి అనిత సైతం స్పందించారు. ఓ మాజీ ముఖ్యమంత్రికి 980 మందితో భద్రత అవసరమా అని ప్రశ్నించారు. భద్రతా సిబ్బంది సంఖ్య చూస్తే ఓ చిన్న గ్రామం ఓటర్లతో సరిపోతుందని ఎద్దేవా చేశారు. సీఎం స్థాయిలో భద్రత ఎలా కల్పిస్తామని ప్రశ్నించారు. జగన్ కు కోడి కత్తి కేసు ఇప్పుడు గుర్తుకొచ్చిందా అని నిలదీశారు. ప్రస్తుతం హోమ్ శాఖ మంత్రి అనిత చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి.

# బొత్స పోటీ వెనుక వ్యూహం...



విశాఖపట్టణం, ఆగస్టు 8, విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బొత్స సత్యనారాయణ పేరును జగన్ ప్రకటించడం వైసీపీలోనే చర్చనీయాంశం అవుతోంది. దీనికి కారణం అసలు బొత్స సొంత గూడు కాంగ్రెస్‌లోకి వెళ్లే ప్రయత్నాల్లో ఉన్నారన్న ప్రచారం జరుగుతున్న సమయంలో ఈ అభ్యర్థిత్వానికి అంగీకరించడమే. బొత్స కూడా పోటీకి సుముఖత వ్యక్తం చేయలేదని కానీ జగన్ కార్పొరేటర్లతో మీటింగ్ పెట్టి పిలిచి బలవంతంగా అంగీకరింప చేసి ప్రకటించారని అంటున్నారు.ఓటమి తరువాత బొత్స పెద్దగా మీడియా ముందుకు కూడా రావటం లేదు. వచ్చినా నామ మాత్రంగా ప్రెస్ మీట్ పెట్టేసి ముగించేస్తున్నారు. స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా పోటీచేసేందుకు ఆయన సిద్ధంగా లేకపోయినా జగన్ తీవ్ర ఒత్తిడి తీసుకువచ్చి ఒప్పించినట్లు వైసీపీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ స్థానానికి మొత్తం 841 ఓట్లు ఉన్నాయి. ఇందులో వైసీపీకి 615 ఓట్లు, అధికార కూటమికి 215 ఓట్లు ఉన్నాయి. ఎన్నికల ముందు, కూటమిప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉమ్మడిజిల్లాకు చెందిన చాలా మంది వైసీపీ కార్పొరేటర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, సర్పంచ్లు తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. వీరంతా స్థానిక సంస్థల శాసనమండలి ఓటర్లే. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బొత్సను పోటీలోకి దింపితే పెద్ద సంఖ్యలో వైసీపీని వీడుతున్న ప్రజా ప్రతినిధులను కట్టడి చేయవచ్చన్నది జగన్ ఉద్దేశం. ఉమ్మడి జిల్లాలోని చాలా మంది వైసీపీ ప్రజా ప్రతినిధులు బొత్స అభ్యర్థిత్వం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇన్నాళ్లూ బొత్స, ఆయన కుటుంబం అనేక పదవులు అనుభవించారనీ, ఎన్నికల్లో ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా మళ్లీ బొత్సకు ఎమ్మెల్సీ అవకాశం ఇవ్వడం ఏమిటని అధికశాతం వైసీపీ ప్రజా ప్రతినిధుల ప్రశ్న. ఇప్పటికే వందనంకాకపోగా స్థానిక సంస్థలకు చెందిన వైసీపీ ప్రజాప్రతినిధులు ఆ పార్టీని వీడి తెలుగుదేశం, జనసేన పార్టీల్లో చేరిపోయారు. మరో 200 మంది తెలుగుదేశంలో చేరేందుకు సిద్ధమైనట్లు వైసీపీ వర్గాలే చెబుతున్నాయి. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు బొత్స సత్యనారాయణ కూడా తొలుత అంగీకరించలేదని బొత్స కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తారన్న ప్రచారం జరుగుతుండటంతో ఎలాగైనా బొత్సను ఎమ్మెల్సీ బరిలో నిలిపి పార్టీ మారకుండా కళ్లెం వేయాలన్నది జగన్ ప్లాన్ గా వైసీపీ నేతలు చెబుతున్నారు. బొత్స సత్యనారాయణ ఇప్పటికే కేంద్రంలోని కాంగ్రె స్ పెద్దలతో టచ్ లో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. రాహుల్ గాంధీకి దగ్గర వ్యక్తులుగా ఉన్న కొందరు నేతలు కాంగ్రెస్ పార్టీలోకి వచ్చి షర్మిల ఆధ్వర్యంలో పని చేయాలని బొత్సకు సూచించినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో వైసీపీకోలుకునే పరిస్థితి లేదని భావించిన బొత్ససత్యనారాయణ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు సానుకూలంగా ఉన్నారని అంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న జగన్ మోహన్ రెడ్డి, బొత్సను బలవంతంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ఒప్పించారనివైసీపీ వర్గాలే చెబుతున్నాయి.అన్నీ నేను చూసుకుంటానని బొత్సను జగన్ బరిలోకిదింపారు. జగన్ మాట తీసేయలేక అయిష్టంగానే బొత్స పోటీకి సరే అన్నారనివిశాఖ ఉమ్మడి జిల్లా రాజకీయాల్లో టాక్ నడుస్తోంది. విశాఖ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికను తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. దీంతో బొత్సను ఓడించేందుకు తెలుగుదేశం వ్యూహాలు రచిస్తోంది. సోమవారం సాయంత్రం పల్లా శ్రీనివాస్ నివాసంలో అయ్యన్న పాత్రుడు, సీఎం రమేష్, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు భేటీ అయ్యారు. అరకు, పాడేరుకు చెందిన వైసీపీ ఎంపీటీసీ లు, జెడ్పీటీసీ లపై వారు ఫోకస్ పెట్టారు. ఈ సమావేశానికి ఏజెన్సీకి చెందిన 60 మంది వైసీపీ ఎంపీటీసీ, జెడ్పీటీసీలు హాజరయ్యారు. వారిని నేరుగా అమరావతిలో క్యాంపుకు తరలించినట్లు తెలిసింది. కూటమి నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పీలా గోవింద్ పేరును సీఎం చంద్రబాబు నాయుడు దాదాపు ఖరారు చేసినట్లు సమాచారం. బొత్స అభ్యర్థిత్వంపై అసంతృప్తితో ఉన్న కొందరు వైసీపీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు ఇప్పటికే కూటమి పార్టీలో చేరిపోయారు. దీంతో.. ప్రస్తుతం కూటమి అభ్యర్థికి అనుకూలంగా ఉన్న స్థానిక ప్రజాప్రతినిధుల సంఖ్య 500కు చేరినట్లు తెలుస్తోంది. తాజా పరిణామాలతో బొత్స సత్యనారాయణ ఓటమి దాదాపు ఖాయమైనట్లు ఏపీ రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతుంది.

# వైసీపీ జిల్లా అధ్యక్షుల మార్పులు

అనంతపురం, ఆగస్టు 8, ఊహించని పరాభవం తర్వాత వైసీపీని క్షేత్ర స్థాయి నుంచి బలోపేతం చేయడానికి మాజీ సీఎం వైఎస్ జగన్ సన్నాహాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఈ సమయంలో ముందుగా ఆయన అనంతపురం జిల్లాపై ఫోకస్ పెట్టినట్టు చెప్తున్నారు. 2019 నుంచి అధికారంలో ఉన్న వైసీపీకి జిల్లా రథసారధిగా మొదట శంకర్ నారాయణ కొనసాగారు. జిల్లాల విభజన తర్వాత అనంతపురానికి పైలా నర్సింహయ్య.. సత్యసాయి జిల్లాకు హిందూపురం నేత నవీన్ నిశ్చల్ నియమితులయ్యారు. అయితే ప్రక్షాళనలో భాగంగా జగన్ ఈసారి ఎవరికి బాధ్యతలు అప్పగిస్తారో అని తీవ్రంగా చర్చ జరుగుతోందిఉమ్మడి అనంతపురం జిల్లాలో వైసీపీకి మొదటి నుంచి అండగా ఉంటున్నది రెడ్డి సామాజిక వర్గ నాయకులు. అయితే వైయస్ జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల్లో బీసీ కార్డును ముందుపెట్టి ఆ ఎన్నికల్లో అనంతపురం జిల్లాలో 14 ఎమ్మెల్యే స్థానాల్లో 12.. రెండు ఎంపీ స్థానాలు గెలుచుకున్నారు. ఆ రెండు ఎంపీ స్థానాల్లో కూడా ఉమ్మడి అనంతపురం జిల్లాలో బలమైన సామాజిక వర్గాలైన కురుబ, బోయ సామాజిక వర్గాలకు స్థానం కల్పించారు. అన్నీ బాగానే ఉన్నప్పుడు అధ్యక్ష మార్పు గురించి ఎప్పుడు ప్రస్తావన రాలేదు. కానీ 2024 ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత జిల్లా అధ్యక్షులు మార్పుపై చర్చ రావడంతో ఎవరైతే బాగుంటుందని.. వైసీపీ అధినాయకత్వం మీమాంసలో పడ్డారని భావిస్తున్నారు.వైసీపీ జిల్లా అధ్యక్ష పదవులకు కూడా భారీగానే పోటీ ఉన్నట్లు తెలుస్తోంది. ఇన్నాళ్లు అనంతపురం, సత్యసాయి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇద్దరు బీసీ నేతలు నిర్వహించారు. దాంతో మళ్లీ పార్టీ అధ్యక్షుడిగా బీసీ నేతలకే ఛాన్స్ ఇవ్వాలని జగన్ భావిస్తున్నారట. రెండు జిల్లాలకు ఒకే సామాజిక వర్గం అయితే మొదటికే మోసం వస్తుందనుకొని ఒక జిల్లాకు బీసీ.. మరో జిల్లాకు ఓసీ అయితే సమతుల్యత ఉంటుందని అనుకుంటున్నారట. అందుకు గాను అనంతపురం జిల్లా పార్టీ అధ్యక్షుడిగా మాజీ మంత్రి శంకర్ నారాయణకు మరోసారి అవకాశం ఇవ్వనున్నట్టు భావిస్తున్నారు. అలానే సత్యసాయి జిల్లాకు ధర్మవరం మాజీ ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డికి అప్పగించే ఛాన్స్ ఉందని టాక్ నడుస్తోంది. దీనిపై త్వరలోనే నిర్ణయం వెలువడనుందని అనుకుంటున్నారు.జిల్లా అధ్యక్షుడిగా పనిచేసేందుకు.. శంకర్ నారాయణ సుముఖంగా లేనట్లు పార్టీలో ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉండగా శంకర్ నారాయణ సత్యసాయి జిల్లా అధ్యక్ష పదవి ఇస్తే పనిచేయడానికి అంగీకరించే అవకాశం ఉందని మరో వాదన బయటకి వస్తోంది. మరోవైపు అనంతపురానికి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, మాజీ మంత్రి ఉషశ్రీ చరణ్ లలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వాలని పార్టీ పెద్దలను కోరుతున్నట్టు టాక్ నడుస్తోంది. ఈ ఐదు సంవత్సరాలు కూటమి ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకు రాజకీయ అనుభవం ఉన్న నాయకులకు అవకాశం ఇవ్వాలని మరికొందరు కోరుతున్నారని చర్చ జరుగుతోంది.అటు సత్యసాయి జిల్లాకు అధ్యక్షుడిగా.. ధర్మవరం మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.. అనంతపురం అర్బన్ మాజీ ఎమ్మెల్యే, సీనియర్ నాయకుడు అనంత వెంకటరామిరెడ్డి పేరు రేసులో ఉన్నట్టు తెలుస్తోంది. వెంకట రామిరెడ్డి.. సీనియర్ నాయకుడుగా జిల్లా గురించి.. అలానే తాగు, సాగునీటి పట్ల అపార అనుభవం ఉన్న నేపథ్య ంలో ప్రభుత్వాన్ని నిలదీయడానికి అవకాశం ఉంటుందని పేర్కొంటు న్నారు. అయితే వెంకట రామిరెడ్డి జిల్లా అధ్యక్ష పదవితో పాటు వైసీపీ లో కీలక పదవుల్లో ఒకటి కావాలని కోరుతున్నారట. మరోవైపు తాడిపత్రి ఎమ్మెల్యే పెద్దారెడ్డి లాంటివారికి జిల్లా అధ్యక్ష పదవి అప్పగిస్తే బాగుంటు ందని పలువురు నాయకులు అభిప్రాయ పడుతున్నారు.ఈ క్రమంలో జగన్ అధ్యక్ష బాధ్యతలు ఎవరికి అప్పగిస్తారు తీవ్ర చర్చ జరుగుతోంది. మళ్లీ బీసీ కార్డు తోనే ముందుకు వెళ్తారా.. లేక సమ న్యాయం చేస్తారా.. నేతలను సంతృప్తి చేయడానికి పదవితో పాటు కోటరీలో కూడా ఛాన్స్ ఇస్తారా ? అని తెలియాలంటే వేచి చూడాల్సిందే..

# లంక గ్రామాల తాగు నీటి సమస్య తీరుస్తాం -ఎమ్మెల్యే చింతమనేని

ఏలూరు,ఏలూరు రూరల్, కొల్లేటి గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న త్రాగునీటి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపడతామని లంక గ్రామాల ప్రజల కు అన్ని విధాల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.మీకోసం మీ చింతమనేని



కార్యక్రమంలో భాగంగా ఏలూరు రూరల్ మండలం లోని ప్రతి కోళ్ల లంక, పైడిచింతపాడు, కొక్కిరాయ లంక గ్రామాల్లో స్థానిక నాయకులు అధికారులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కు కూటమి నాయకులు, అభిమానులు, కార్య కర్తలు, పూల జల్లులతో, మంగళ వాయిద్యాలతో, పుష్పగుచ్చాలతో, మహిళల మంగళహారతులతో, భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.గ్రామంలో నెలకొని ఉన్న రోడ్లు, డ్రైనేజీలు, ఫించన్లు మంజూ రు సహా పలు ప్రజా సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దృష్టికి తీసుకురాగా సత్వరమే వాటిని పరిషిష్కరించెల చర్యలు చేపట్టాలని అధికారులకు చింతమనేని ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా దెందులూ రు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేటి లోని పలు లంక గ్రామాల ప్రజలు త్రాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారని, వారానికి ఒకసారి కూడా త్రాగు నీరు సరఫరా జరగకుండా ఇబ్బంది పడుతున్నారంటే లంక గ్రామాలు పరిస్థితి ఎంత దయనీయంగా ఉందో తెలుస్తుందని అన్నారు. సత్వరమే త్రాగు నీటి సమస్యను పరిష్కరించటానికి అధికారులు చర్యలు తీసుకోవాలని, పైప్ లైన్ నిర్మాణాలు చేపట్టటానికి అంచనా లు సిద్దం చేసి పనులు సత్వరమే జరిగేలా చూడాలని ఆదేశించారు. గ్రామాల్లో 4దశాబ్దాల పైగా నివాసం ఉంటున్న గ్రామస్తులకు గ్రామ వాటాల విషయంలో అన్యాయం జరగకుండా గ్రామ పెద్దలు చొరవ చూపాలని చింతమనేని సూచించారు. లంక గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

# జగన్ లో ఊహించని మార్పు...

గుంటూరు, ఆగస్టు 8, వైసీపీ అధినేత జగన్ కొత్త ప్లాన్ ఏంటి? చంద్రబాబు సర్కార్‌ను ఇబ్బందిపెట్టడమేనా? జగన్ వేసిన కొత్త పాచికలు వర్కవుట్ అయ్యేనా? మళ్లీ బూమరాంగ్ అయ్యేనా? జగన్ ఎత్తుకు సీఎం చంద్రబాబు పైఎత్తు వేస్తున్నారా? ఇంతకీ ఆ స్కెచ్ ఏంటి?వైసీపీ అధినేత, మాజీ సీఎం, పులివెందుల ఎమ్మెల్యే జగన్ కొత్త స్కెచ్ వేశారు. మా పార్టీ కార్యకర్తలపై పదే పదే దాడులు జరుగుతున్నాయంటూ చెప్పే ప్రయత్నం చేస్తున్నారు మాజీ సీఎం. అంతర్గతంగా ఏపీలో ఎలాంటి దాడులు జరగకపోయినా.. టీడీపీ నేతలు, కార్యకర్తలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నట్టు కనిపిస్తోంది. ఒకవేళ టీడీపీ కార్యకర్తలు రెచ్చిపోతే దాన్ని భూతద్దంలో చూపించాలన్నది అసలు ఆలోచన.జగన్ ఎత్తుగడలను ముందే పసిగట్టిన సీఎం చంద్రబాబు.. నేతలను, కార్యకర్తలను శాంతపరిచే ప్రయ త్నం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ దాడులకు దిగవద్దని, చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకుందామని చెబుతున్నారు. ఆ దిశగా అడుగులు వేస్తున్నారు. కార్యకర్తల కంటే ముందు.. ఆ పార్టీ నేతలపై కూటమి సర్కార్ దృష్టిపెట్టింది. ఆ దిశగా అడుగులు వేస్తోంది.డిప్యూటీ సీఎం పవన్ సైతం కేడర్‌ను సముదాయిస్తున్నారు. ప్రజలు గెలిపించింది రివేంజ్ తీర్చుకునేందుకు కాదని, మంచి పాలన అందిస్తారని భావిస్తున్నారని గుర్తు చేస్తున్నారు. గతంలో మనల్ని ఇబ్బందులు పెట్టినవారిపై కచ్చితంగా చర్యలు తప్పవని కుండబద్దలు కొట్టేశారు.జగన్ మీడియా ముందుకు వచ్చిన ప్రతిసారీ నవ్వుకోవడం ఏపీ ప్రజల వంతైంది. కూటమి ప్రభుత్వంఅధికారంలోకి వచ్చి దాదాపు రెండు నెలలు అవుతోంది. ఇప్పట వరకు 30కి పైగానే హత్యలు జరిగాయంటూ మీడియా ముందు తెగ గగ్గోలు పెడుతున్నారు అధినేత. అల్లరి మూకల దాడిలో గాయపడిన కార్యకర్తలను మంగళవారంవిజయవాడలోజగన్ పరామర్శించారు.హత్యకు గురైనవారి జాబితా ఇవ్వాలని మీడియా పదేపదే అడిగినప్పటికీ దాని నుంచి తప్పించుకునే ప్రయత్నం చేశారు.. చేస్తున్నారు పులివెందుల ఎమ్మెల్యే. నేతలు, బాధిత కుటుంబాలను పరామర్శించ డానికి వెళ్లిన జగన్.. కేవలం 30 సెకన్లు మాత్రమే గురించి మాట్లాడారు. మిగతా 10 నిమిషాలు ఎప్పటి మాదిరిగానే తమ ప్రభుత్వ పథకాల గురించి చెప్పడంతో.. నవ్వుకోవడం ప్రజల వంతైంది.మీడియా ముందుకు వచ్చిన ప్రతిసారీ జగన్ కాస్త ఇబ్బందిపడుతున్నట్లు కనిపిస్తున్నారు. ఒకప్పుడు నవ్వుతూ కూల్‌గా చెప్పాల్సిన నాలుగు మాటలు చెప్పేవారు. ఇప్పుడు అది మచ్చుకైనా కనిపించలేదని, మరి విషయం ఏంటో తెలీదంటున్నారు. జగన్‌కు ఏమైనా సమస్యలు ఉండే వుండవచ్చని ప్రత్యర్థుల నుంచి సెటైర్లు పడిపోతున్నాయి. మొత్తానికి జగన్ వేస్తున్న కొత్త పాచికలు సీఎం చంద్రబాబు ముందు చిత్తవుతున్నట్లు కనిపిస్తున్నాయి.

# ఇక కొలిక్కి రానున్న వివేకా హత్య కేసు

కడప, ఆగస్టు 8, త్వరలోనే న్యాయం గెలవబోతోంది. ఇన్నేళ్ల నిరీక్షణకు సత్ఫలితాలు రానున్నాయి. త్వరలోనే దోషులకు శిక్ష పడనుంది. ఈ కేసులో సీబీఐ చేయాల్సింది చాలా ఉంది. హత్యలు చేయించిన వారు చట్టసభల్లో ఉండకూడదు. " అని వైఎస్ వివేకానందరెడ్డి కుమార్తె వైఎస్ సునీత అమరావతిలో ఏపీ హోంమంత్రి వంగలపూడి అనితతో సమావేశం తర్వాత వ్యాఖ్యానించారు. తన తండ్రి హత్య కేసులో చివరికి నిందితులకు శిక్ష పడుతుందని ఆమె గట్టి నమ్మకానికి వచ్చారు. సునీతకు అంత నమ్మకం ఎలా కలుగుతోంది ?. ఏపీ ప్రభుత్వం ఈ కేసులో కొత్తగా ఏమైనా చేయబోతోందా ? వైఎస్ వివేకా హత్య కేసు ప్రస్తుతానికి ఎక్కడిదక్కడే ఉంది. సుప్రంకోర్టు గతంలో గత ఏడాది జూన్ 30 తేదీలోపు దర్యాప్తు పూర్తి చేయాలని సీబీఐని ఆదేశించింది. ఆ మేరకు సీబీఐ దర్యాప్తు పూర్తి చేసి వివరాలను సుప్రీంకోర్టుకు సీల్డ్ కవర్‌లో సమర్పించింది. అయితే ఇంకా దర్యాప్తు చేయాల్సి ఉందని సీబీఐ చెబుతోంది. అ అంశంపై ఇంకా సుప్రీంకోర్టులో విచారణ జరగాల్సి ఉంది. అదే సమయంలో వివేకా హత్య కేసులో అవినాష్ రెడ్డి, గంగిరెడ్డిల బెయిల్ రద్దు చేయాలంటూ సునీత దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ జరగాల్సి ఉంది. ఇంకా విచారణకు రాలేదు. సీబీఐ కోర్టులో ప్రస్తుతం విచారణ జరుగుతున్నా ఇంకా పూర్తి స్థాయి ట్రయల్ ప్రారంభం కాలేదు. నిందితులకు బెయిల్ కూడా లభించడం లేదు. తాజాగా కీలక నిందితునిగా ఉన్న ఉమాశంకర్ రెడ్డి బెయిల్ పిటిషన్‌ను తిరస్కరించారు. అంతకు ముందు తనను నిందితుడు, అనుమానితుడు జాబితా నుంచి తొలగించి సాక్షుల జాబితాలో చేర్చాలని దాఖలైన పిటిషన్‌కు అనుకూలంగా తీర్పు వచ్చింది. సీబీఐ ఇంకా దర్యాప్తు చేయాల్సి ఉన్నదని చెబుతోంది. ఇప్పటికైతే సుప్రీంకోర్టు ఇచ్చిన గడువు ముగియడంతో అప్పటి వరకూ వివరాలు సమర్పించి సైలెంట్ గా ఉన్నారు. సుప్రీంకోర్టు నుంచి వచ్చే తదుపరి ఆదేశాల మేరకు నిర్ణయం తీసుకోనున్నారు. ఈ విషయంలో నిందితులకు ఖచ్చితంగా శిక్ష పడేలా చూడాలన్న లక్ష్యంతో ఉన్న వైఎస్ సునీత సుప్రీంకోర్టులో సీనియర్ లాయర్లతో వాదనలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో సునీత.. సుప్రీంకోర్టులో సీబీఐ విచారణకు మరి కొంత సమయం ఇవ్వాలని కోరే అవకాశాలు ఉన్నాయి. అమరావతిలో సునీత మాట్లాడినప్పుడు ఈ కేసులో ఇంకా సీబీఐ చేయాల్సింది చాలా ఉందని చెప్పారు. అంటే ఆ దిశగా ఆమె కొత్త ప్రయత్నాలు చేసే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో ప్రభుత్వం మారింది. అయితే విచారణ ప్రభుత్వం చేతుల్లో లేదు. కనీసం విచారణ జరిగే కోర్టులు కూడా ఏపీలో లేవు. అయితే.. హత్య జరిగింది ఏపీలో కాబట్టి.. దర్యాప్తునకు ప్రభుత్వ సహకారం పూర్తి స్థాయిలో అవసరం ఉంది. గత ప్రభుత్వం ఏ మాత్రం సహకరించలేదన్నది బహిరంగసత్యం. దర్యాప్తు చేస్తున్న సీబీఐ అధికారుల మీదనే కేసులు నమోదు చేశారు. అవినాష్ రెడ్డిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ కర్నూలు పోలీసులు సహకరించకపోవడంతో అరెస్టు చేయలేకపోయారు. ప్రభుత్వంలోని పెద్దలు సీబీఐ అధికారులపై తీవ్ర ఆరోపణలు చేశారు. చివరికి సునీత విచారణను తెలంగాణ హైకోర్టుకు మార్చాలని సుప్రీంకోర్టుకు వెళ్లి విజయం సాధించారు. కొత్తగా దర్యాప్తు చేసే విషయంలో సీబీఐకి ఎలాంటి సహకారం కావాలన్నా పూర్తి స్థాయిలో ఏపీ ప్రభుత్వం సహకరిస్తుంది. అందులో సందేహం లేదని అనుకోవచ్చు. వైఎస్ వివేకా హత్య కేసులో రాజకీయ కోణాలు ఉన్నాయని సీబీఐ చెబుతోంది. అందుకే ఈ కేసును వీలైనంత వేగంగా కొలిక్కి తీసుకు వచ్చి ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం పెంచాలన్న అభిప్రాయాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఈ దిశగా త్వరలో సీబీఐ మరోసారి విచారణ జరపడం.. ఈ సారి ఆటంకాలు లేకుండా వేగంగా దర్యాప్తు పూర్తి చేసి .. నిందితుల్ని జై?కు పంపడం ఖాయమని భావిస్తున్నారు.

## కోవెలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్,గా పి. హను మంత్ నాయక్,బాధ్యతలు స్వీకరణ.



శ్రీప్రస్థానం న్యూస్ కోవెలకుంట్ల :- కోవెలకుంట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పి. హనుమంత్ నాయక్, స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ జయచంద్ర,ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన సి. ఐ. మాట్లాడుతూ కోవెలకుంట్ల సర్కిల్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్య కలాపాలు అరికట్టేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు..

## ఆదర్శ పాఠశాల రుద్రవరం ఎస్.ఏమ్ సి కమిటీ ఎన్నిక....

ఎన్నికైన సభ్యులతో పాఠశాల ఉపాధ్యాయ బృందం.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎస్ ఎమ్ సిచైర్మన్ గా బి.ప్రసాద్ మరియు వైస్ చైర్మన్ గా మబ్బు లక్ష్మి ఎన్నిక అయ్యారు అని ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఎన్నికైన సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించినారు. బి ప్రసాద్ మరియు ఏం.లక్ష్మి మాట్లాడుతూ స్కూల్ కి ఎల్లవేళలా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తాము అని కమిటీ సభ్యుల మధ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు, విద్యార్థినీ, విధ్యార్థుల తల్లి తండ్రులు,వైస్ ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,కిరణ్ కుమార్,సతీష్,ఖలీల్,రాజ్ నారాయణ్, రఫీ,పి. డి శ్రీనివాసులు, జాయిసి, వసుంధర, జ్యోత్స్న, శిరీష బాయ్,చవాన్,మధు, వెంకట రమణ, ఇష్క్, లలిత మరియు పుర ప్రముఖులు,రుద్రవరం గ్రామ వాసులు,తువ్వపల్లి గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో నాగుల చవితి పర్వదిన వేడుకలు.

నాగులకు పూజలు చేస్తున్న భక్తులు.



నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండల పరిధిలోని అన్ని గ్రామాలలో గురువారం నాగుల చవితి పర్వదిన వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. మండలంలో అన్ని గ్రామాలలో స్థానికంగా దగ్గరలో ఉన్న నాగుల కట్ట వద్ద, నాగుల విగ్రహాలకు మహిళలు ప్రత్యేక పూజలంకరణ చేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. అనంతరం నువ్వుల లడ్డులను, పాలను ప్రసాదంగా సమర్పించి పూజలు నిర్వహించి, కోరిన కోర్కెలు కొంగుబంగారమై తీర్చాలని వారు నాగులను కోరారు.

## ప్రశాంతంగా ముగిసిన ఎస్ఎంసి ఎన్నికలు

శ్రీ ప్రస్థానం-గడివేముల:- ఆగస్టు 9:- మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ప్రశాంతంగా స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నికలు జరిగాయి.ఎక్కడా అవాంచనీయ సంఘటనలు జరకుండా పోలీసులు, రెవెన్యూ, ఉపాధ్యాయుల పర్యవేక్షణలో నూతన కమిటీలు ఎన్నికయ్యాయి. మండలంలో మొత్తం 38 స్కూల్లో 36 స్కూళ్లలో ఎన్నికల జరగగా 31 ఏకగ్రీవమయ్యాయి. 5 చోట్ల ఓటింగ్ నిర్వహించారు. మిగతా రెండు గ్రామాల్లో అనివార్య కారణాలవల్ల ఉపాధ్యాయులు ఎన్నికలు జరుపలేకపోయారు.



## ప్రశాంతంగా ముగిసిన స్కూల్ మేనేజ్ మెంట్, కమిటీ ఎన్నికలు .యం ఈ ఓ వెంకట సుబ్బయ్య.





కోవెలకుంట్ల, శ్రీ ప్రస్థానం న్యూస్ :- కోవెలకుంట్ల మండలం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో గురువారం నిర్వహించిన స్కూల్ మేనేజ్ మెంట్ కమిటీ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయనీ కోవెలకుంట్ల మండల యం ఈ ఒ. తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవెలకుంట్ల మండలంలో మొత్తం 36 ప్రభుత్వం పాఠశాలలో పేరెంట్స్ కమిటీ ఎన్నికలు ఎటువంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరిగాయాని, సహకరించిన పేరెంట్స్ అందరికి ధన్యవాదములు తెలుపుతూ కొత్తగా ఎన్నికైన చైర్మన్ లకు మరియు వైస్ చైర్మన్ లకు శుభాకాంక్షలు తెలిపారు . కోవెలకుంట్ల పట్టణ గాంధీనగర్ యం పి పి పాఠశాలలో పాఠశాల ప్రసానోపాధ్యాయులు ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్మన్ మరియు 15 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. స్కూల్ చైర్మన్ గా 4 వ తరగతి చదువుతున్న మట్టి గోకుల కృష్ణ తండ్రి మట్టి నాగేశ్వర రావు,ఛైర్మెన్, గా అలాగే వైస్ చైర్మన్ గా రేష్మ,ను కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మాపై నమ్మకం ఉంచి పాఠశాల చైర్మన్ మరియు వైస్ చైర్మన్, లుగా ఏకగ్రీవంగా ఎన్నికైఏందుకు సహకరించిన కమిటీ సభ్యులందరికీ ముందుగా ప్రత్యేక కృతజ్ఞతా భినందనలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్,లచేత ప్రధానోపాద్యులు మధుమతి , ప్రమాణ స్వీకారం చేయించారు.. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ మీ అందరి సహాయ సహకారాలతో పాటశాల అభివృద్ధికి మా వంతు కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యా యులు మధుమతి, ఉపాధ్యాయులు మనోహర్, శిరోమణి విద్య వాలంటీర్ రేష్మ, పద్మావతి మరియు తల్లి దండ్రులు పోలీస్ సిబ్బంది కో అప్షన్ సభ్యులు అబ్దుల్లా మరియు సభ్యులు పాల్గొన్నారు..

## ఏకగ్రీవంగా ఎస్ ఎమ్ సి ఎన్నికలు.

ఎన్నికైన ఛైర్మన్ , వైస్ ఛైర్మన్ లతో ప్రమాణం చేస్తున్న ఉపాధ్యాయులు.





నంద్యాల/రుద్రవరం-శ్రీ ప్రస్థానం:-మండలంలోని 21 పంచాయతీ పరిధిలో ఉన్న 56 ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం నిర్వహించిన ఎస్ ఎమ్ సి ఎన్నికలు ఏకగ్రీవంగా ప్రశాంతంగా ముగిశాయి. మండలంలోని చిలకలూరు, కొండమాయపల్లె పాఠశాలలో చైర్మన్ వయసు చైర్మన్ ల ఎన్నికపై పోటీ నెలకొంది. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలాంటి ఘర్షణలు వాగ్వాదం లేకుండా పోలీస్ బందోబస్తు మధ్య విద్యార్థుల తల్లిదండ్రులు చేతులెత్తి చైర్మన్ లను వైస్ చైర్మన్ లను ఎన్నుకున్నారు. పాఠశాలల్లో ఎలాంటి అల్లర్లు జరగకుండా ఎంఈఓ 2 శ్రీలక్ష్మి పోలీస్ బందోబస్తు మధ్య ఎన్నికలు జరిపించారు. ఇందులో భాగంగా మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు యర్రం ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు పెద్దకంబలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు పందిర్ల పల్లె, అప్పనపల్లి గ్రామాలలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని పాఠశాలల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన చైర్మన్లు, వైస్ చైర్మన్లు మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి మేమందరము కలిసికట్టుగా పనిచేస్తామని ప్రమాణం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు..





దొర్నిపాడు,ఆగస్టు:08, శ్రీ ప్రస్థానం న్యూస్:- దొ ర్నిపాడు మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల్లో గల జెడ్పీ, కెజిబివిపి.ఎంపియూపి, ప్రైమరీ పాఠశాలలో గురువారం నిర్వహించిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలను ఉపాధ్యాయులు అధ్వర్యంలో టీడిపి నాయకుల పర్యవేక్షణలో మండల ఎస్.ఐ.సురేష్, సహకారంతో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో ముగిశాయి.. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల తల్లిదండ్రులు చేత ఏకగ్రీవంగా ఎన్నికాబడిన నూతన ఛైర్మెన్, వైస్ చైర్మన్,లను ఆయా గ్రామాల్లో గల పాఠశాల ప్రధానోపాధ్యాయుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఆ తరువాత ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్,ల యొక్క విధి విధానాల పై సమీక్షా సమావేశాలు నిర్వహించారు. అనంతరం చైర్మన్లు మాట్లాడుతూ పాటశాల అభివృద్దిలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తే లేదని అందుకు మీ అందరి సహాయ సహకారాలు తప్పని సరి అని కమిటీ సభ్యులను కోరారు.. ఈ కార్యక్రమంలో మాజీ మండలాద్యక్షులు భూమా బ్రహ్మానంద రెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ లు బబ్బురి వెంకట స్వామి, సిద్ది సత్యం, గ్రామ టిడిపి నాయకులు అమరేశ్వర్ యాదవ్,మల్లేష్ చౌదరి, జీ.కృష్ణా రెడ్డి, నారాయణ స్వామి, గోపాల్ నాయుడు,లింగుట్ల వెంకట నాయుడు,కొత్త పల్లె సురేంద్ర, కాశీ విశ్వనాథ్ రెడ్డి, బి.కృష్ణా రెడ్డి,రమేష్, ఎంపీటీసీ,కె.మెహబూబ్ బాషా,బి.వెంకట రామి రెడ్డి, కట్టుబడి భాషా, సర్పంచ్ లు బి.శివ రామి రెడ్డి ,ఎం. రామ కృష్ణా రెడ్డి,జి.బాల సుబ్బయ్య, భూమా ప్రభాకర్ రెడ్డి,బి. ఉమా దేవి,ఎం.బాలయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు..

## భక్తి శ్రద్ధలతో నాగుల చవితి వేడుకలు.



దొర్ని పాడు, ఆగస్టు:08, శ్రీ ప్రస్థానం న్యూస్:- దొర్ని పాడు మండల కేంద్రం తో పాటు ఆయా గ్రామాల్లో గురువారం నాగుల చవితి పండుగ వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. మండలం లోనీ ఆయా గ్రామాల్లో గల నాగుల పుట్ట వద్దకు ఉదయం నుంచే మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని నాగుల కట్టకు వద్దకు వచ్చి నాగుల విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి నాగులకు ఇష్టమైన నువ్వుల పిండి, పాలు పోసి పూజలు చేసిన అనంతరం కోరిన కోర్కెలు తీర్చాలనీ మొక్కులు చెల్లించు కుంటారు..

## చెత్త సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకొని రండి

జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల/ పాణ్యం, ఆగస్టు 08:-వంద రోజుల ప్రణాళికలో భాగంగా నిరుపయోగంగా ఉన్న చెత్త సంపద తయారీ కేంద్రాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పంచాయతీ అధికారులను ఆదేశించారు. గురువారం పాణ్యం మండల కేంద్రం, బలపనూరు గ్రామంలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారుఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా చెత్త నుండి సంపద సృష్టించే తయారీ కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలన్నారు. జిల్లాలో ఉన్న 325 చెత్త సంపద కేంద్రాలను అక్టోబర్ 2 నాటికి పూర్తిస్థాయిలో వినియోగంలోకి తెచ్చేందుకు అవసరమైన ప్రతిపాదనలను ఇవ్వాలని డిపిఓ మంజులవాణిని కలెక్టర్ ఆదేశించారు. క్లాత్ మిత్ర సిబ్బందికి పంచాయతీని నుండి వేతనాలు చెల్లించే ప్రాంతాల్లో చెత్త సంపద తయారీ కేంద్రాల్లో వర్మి కంపోస్ట్ ఎరువు తయారవుతోందని, వేతనాలు చెల్లించని ప్రాంతాల్లో సరిగా జరగడంలేదని డిపిఓ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. కొన్ని షెడ్లకు పైకప్పు లేకపోవడం, చిన్నచిన్న మరమ్మత్తులు, నిర్వహణ లేకపోవడం వల్ల కూడా సంపద కేంద్రాలు నిరుపయోగంగా మారాయన్నారు. సిబ్బంది వేతనాలకు సంబంధించి, నిర్వహణపై ప్రభుత్వం దృష్టికి ప్రతిపాదనలు పంపిస్తామని కలెక్టర్ తెలిపారు. సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంల నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలపై కలెక్టర్ ఆరా తీసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడికి చేరుకున్న ప్రజలతో కలెక్టర్ సంభాషిస్తూ సమస్యలపై వివరాలు సేకరించగా రసూల్ పేటకు వెళ్లే దారిలో వంక ప్రవహిస్తోందని బ్రిడ్జి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ను కోరారు. 100 రోజుల ప్రణాళికలో బ్రిడ్జి ఏర్పాటు ప్రతిపాదనలు చేర్చి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వివరించారు.

## పూర్తయిన విద్యా కమిటీ చైర్మన్ లు ప్రక్రియ



పతికొండ న్యూస్ ఆగస్టు 08 పత్తికొండ మండల పరిదిలోనే ప్రభుత్వ పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ల ప్రక్రియ దాదాపు పూర్తయినట్లే అని విద్యాధికారులు అన్నారు.పతికొండ పట్టణంలో మరియు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో దాదాపు 46 పాఠశాలలు వుండగా దాదాపు 45 పాఠశాలలో కూడా తెలుగుదేశం పార్టీ మద్దతుదారులే విద్యా కమిటీ చైర్మన్ లగా ఎన్నికైనట్లు విద్యాధికారులు తెలిపారు. కేవలం ఒక అట్టికెలగుండు గ్రామం మాత్రమే ఎనిక కాలేదని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండడం చేత ప్రతి ఒక్కరు కూడా తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపి గ్రామాలలో కూడా తెలుగుదేశం పార్టీ నాయకులకే పటం కట్టారు గెలుపొందిన విద్యార్థులు గ్రామాలలో పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేయాలని పాఠశాల హెడ్మాస్టర్లు,మండల విద్యాధికారులు తెలిపారు.గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు,అల్లర్లు జరగకుండా పత్తికొండ అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జయన్న మరియు పోలీసు సిబ్బందితో విధులు నిర్వహించారు

## విద్యా కమిటీ చైర్మన్ గా రాజు. వైస్ చైర్మేన్ గా నల్లమల రామాంజనమ్మ



పత్తికొండ ఆగస్టు 8పత్తికొండ పట్టణంలోని ఎంపీపీ సెంట్రల్ స్కూల్ నందు స్కూల్ ప్రధానోపాధ్యాయులు చెన్నకేశవులు గారి ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్మెంట్ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ గా యు రాజు టిడిపి విద్యా కమిటీ వైస్ చైర్మన్ గా నల్లమల రామాంజినమ్మ సిపిఐ వీరిద్దరిని స్కూల్ పేరెంట్స్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది

## వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

నందికొట్కూరు :=నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలో ని ఏబీఎం పాలెం కు చెందిన టీడీపీ నాయకులు జయన్న(జాను )సోదరుడు కాటేపోగు శివప్రసాద్ వివాహ వేడుక గురువారం స్థానిక వేలాంగిని మాత చర్చి నందు ఘనంగా జరిగింది. ఈ వేడుకల్లో నందికొట్కూరు శాసనసభ్యులు గిత్త జయసూర్య, నంద్యాల పార్లమెంట్ ఇంచార్జ్ మాంద్ర శివానందరెడ్డి, హాజరయ్యారు.

EDITED,PRINTED,PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJITHA PRINTERS, H.NO: 46/801, BUDHAWARAPETA, KURNOOL DIST. - 518001, ANDHRA PRADESH, INDIA. PUBLISHED AT H.NO: 43/217A, N R PETA, KURNOOL DIST., ANDHRA PRADESH, INDIA. EDITOR : PERUMALLA CHENNAKESHAVULU.RNI No : APTEL 2020/80757